18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 05 ఏప్రిల్ 2025 | పేజీలు 13

( మేజర్ న్యూస్ ప్రత్యేకం )

నాడు (నేడు) ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కథనం..



## అనంత అభివృద్ధిలో..

# వినూత్నం వినోద్ కుమార్ !

అలుపెరగని 'అనంత పరిపాలన అధ్యక్షుడిగా జనంలో గుర్తింపు

ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పీపుల్ ఫస్ట్ అనే ప్రభుత్వ పాలసీ ప్రకారం సమర్థవంతంగా ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాలు, కార్యక్రమాల అమలు

- వేసవిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కొరత లేకుండా త్రాగునీరు సరఫరా , పశువులకు నీటి తొట్టెల నిర్మాణ కోసం చర్యలు



- నిర్భయంగా, ప్రశాంతంగా, పారదర్శకంగా సార్వత్రిక ఎన్నికల నిర్వహణ
- తొలిసారిగా.. విజయవంతంగా జిల్లాలో జాతీయ స్థాయి హార్టికల్చర్ కాంక్లేవ్ నిర్వహణ.. జిల్లా కలెక్టర్ ను అభినందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- జిల్లాలో 46 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంకు సిద్ధం చేసిన జిల్లా కలెక్టర్.. రాష్ట్రంలో ల్యాండ్ బ్యాంకును తయారు చేసిన మొట్టమొదటి జిల్లా అనంతపురం జిల్లా.. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పరిశ్రమల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి టిజి. భరత్ సహకారంతో జిల్లాలో పరిశ్రమలు, నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు, 544-డి జాతీయ రహదారులు, గ్రామీణ రహదారుల అభివృద్ధి లక్ష్యం..
- పీఏబిఆర్‌లో నీటి నిల్వ సామర్థ్యం పెంపు.. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు, ఉపాధి హామీ జలశక్తి పథకం కింద లక్ష ఫార్మ్ పాండ్స్ ఏర్పాటుకు చర్యలు

పేజీ 4

"సూర్య" కథనానికి స్పందన



స్పాంజేరియన్ క్రషర్ యూనిట్లను తనిఖీ చేసిన


## కాలుష్య నియంత్రణ అధికారులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** "మసిబారుతున్న గ్రామాలు" శీర్షికన నేటి దినపత్రిక " సూర్య"లో శుక్రవారం ప్రచురితమైన కథనానికి జిల్లా కాలుష్య నియంత్రణ అధికారులు స్పందించారు. రాయదుర్గం నియోజకవర్గం డి.హీరేహాళ్ మండలం, ఓబుళాపురం గ్రామంలో ఐరన్ ఓర్ క్రషర్లు నుండి వెలువడుతున్న దుమ్ము, దూళితో సతమతమవుతున్న విధానంపై వారు క్షేత్రస్థాయిలో శుక్రవారం తనిఖీలు చేపట్టారు. అయితే ఇందులో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. కాలుష్య నియంత్రణ శాఖ నుండి గాని, క్రషర్ యూనిట్లు నెలకొల్పేందుకు గాని ఎలాంటి అనుమతులు లేవని అధికారులు తేల్చారు. ఓబుళాపురం పరిధిలో వీఎస్ఆర్ గ్రూప్, సాయి క్రిష్ణ మినరల్స్, వెంకటరమణ

3 లో

## వైద్యుడికి పోలీస్ కానిస్టేబుల్ వార్నింగ్

- ఉన్నతాధికారి ముందే అంతు చూస్తానని హెచ్చరిక
- ఐదు నెలల క్రితం ఇదే వ్యవహారం
- పోలీసుల తీరుపై వైద్యుల తీవ్ర ఆగ్రహం
- పోలీసుల దౌర్జన్యం పై సర్వత్రా విమర్శలు
- నగరంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఘటన




**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

నగరంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో యూరాలజీ వైద్యుడు రాజశేఖర్ పై శుక్రవారం ఓ కానిస్టేబుల్ పోలీసు ఉన్నతాధికారి ముందే బహిరంగంగా వార్నింగ్ ఇచ్చిన ఘటన తీవ్రదుమారం రేపింది. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ఓ ఖైదీ కి వైద్య పరీక్షల కోసం ఆ సదరు కానిస్టేబుల్ తీసుకొచ్చాడు. అయితే కిడ్నీ సంబంధిత వ్యాధులకు సంబంధించి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇద్దరు వైద్యులు అందుబాటులో ఉండగా వారిలో రంగస్వామి అనే వైద్యుడు అత్యవసర శస్త్ర చికిత్స నిమిత్తం ఆపరేషన్ థియేటర్లో ఉన్నారు. దీంతో శుక్రవారం కావడంతో కిడ్నీ సంబం ధిత వ్యాధులకు సంబంధించి 250 పైచిలుకు రోగులు ఓపిలో వేచి ఉన్నారు. దీంతో ఓపి చూడాల్సిన అవసరం ఉంది కొద్దిసేపు ఆగండి అని సదరు వైద్యుడు ఆ కానిస్టేబుల్ కు సూచిం చాడు. దీంతో ఒక్కసారిగా తాను దురుసు ప్రవర్తనతో వైద్యుడిపై ఇష్టానుసారంగా మాట్లాడి అతనిపై దురుసుగా వ్యవహరించాడని తీవ్ర దుమారం రేగింది. ఆసుపత్రికి వివిధ ప్రాంతాల నుంచి రోగులు వచ్చి ఉన్నారని కొద్దిసేపు వేచి ఉండాలని చెప్పిన వినకుండా నోటికొచ్చినట్లు మాట్లాడి ఏకంగా అతనిని పరుష పదజాలంతో ఇష్టానుసారంగా మాట్లాడాడు.

2 లో

## బూదగవి అభయాంజనేయ స్వామి దేవాలయంలో రథోత్సవ వేడుకలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని బూదగవి గ్రామం లో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన రథోత్సవ వేడుకలు కొన సాగుతున్నాయి. శుక్రవారం ఉత్స వ కమిటీ నిర్వాహకుల పర్యవేక్షణలో అర్చకులు కె. ఎల్ కాంతారావు స్వామి వారికి ప్రత్యేక పూజ లు జరిపారు. ఉదయాన్నే ప్రాతః కాల పూజ, ఆంజనేయ స్వామి వారికి మన్యుసూక్త పురస్సర మధు అభిషేకం, అనంతరం గణపతి, నవగ్రహ హోమాలు, బలిహరణ, మంగళ హారతి తదితర పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం ప్రదోషకాల పూజ, దీక్ష హోమము, శ్రీ అభయాంజనేయ స్వామి వారికి మూల మంత్ర హోమం, తదుపరి బలిహరణ, అష్టావధాన సేవ, తదనంతరం మంగళహారతి, భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలో అప్పుల బాధ భరించలేక రైతు హనుమంత రెడ్డి(44) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘన బెలుగుప్పలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బెలుగుప్ప గ్రామానికి చెందిన హనుమంతు రెడ్డి తనకున్న 4 ఎకరాల పొలంలో గత కొన్ని సంవత్సరాలుగా పంటలు సాగు చేస్తూ పంటలు సరిగా పండక, పంటలకు పెట్టుబడి కోసం 10లక్షల అప్పులు చేసి అప్పులు తీర్చుకోలేక, ఎలా తీర్చాలని ఆలోచిస్తూ గత నెల 30వ తేదీన ఇంట్లో ఎవరు లేని సమయంలో పంటకు పిచికారి చేసే పురుగు ముందును తాగడంతో ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడని తెలిపారు. మృతునికి భార్య సువర్ణ, ఇద్దరు కూతుర్లు అనుష్క, పూజిత కుమారుడు రాకేష్ రెడ్డి ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ తెలిపారు.

## పందుల దొంగ.. మరొకరు అరెస్ట్...

### రూ.40వేలు స్వాధీనం

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామానికి చెందిన బోయ రాజు అనే వ్యక్తికి చెందిన పందులను దొంగలించడంతో జనవరి ఆరవ తేదీ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశామని, గత నెల 28వ తేదీ ఈ కేసుకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని, ఈ కేసులో పరారీలో ఉన్న ఇద్దరు దొంగలలో వారిలో ఒకరిని అనంతపురంనికి చెందిన సాకే ఆదినారాయణ అలియాస్ గుడ్డి ఆదినారాయణ ను గురువారం మధ్యాహ్నం మానిరేవు క్రాస్ వద్ద అరెస్ట్ చేసి, అతని వద్ద 40,000 రూపాయలను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించామని ఎస్ఐ శివ తెలిపారు.

## నక్కలపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సరస్వతి పూజ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం సరస్వతి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు, 2024 – 25 సంవత్సరంలో విద్యార్థులు వారు చదువుకొన్న విజ్ఞానాన్ని చదువుల తల్లి అయిన సరస్వతి అనుగ్రహంతో పరీక్షలు బాగా వ్రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలని సరస్వతి పూజ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామిరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### వ్యవసాయ కూలీలతో

## వెళుతున్న ఆటో బోల్తా

### 12మందికి గాయాలు... ఐదుగురి పరిస్థితి విషమం



విడపనకల్, మేజర్ న్యూస్ : మండలంలోని కొట్టాలపల్లి గ్రామం వద్ద అనంతపురం బళ్లారి జాతీయ రహదారి మీదుగా వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటో శుక్రవారం బోల్తా పడింది. ఈ ప్రమాద ఘటనలో 12 మంది కూలీలు గాయపడగా, అందులో 5 మంది పరిస్థితి విషమంగా ఉంది. సమీప బంధువుల సమాచారం మేరకు వివరాలు. కరకముక్కల గ్రామంలో మిరప పంట తొలగించడానికి వెళ్లి కూలీ పనులు పూర్తిచేసుకుని స్వగ్రామం కొట్టాలపల్లికి తిరిగి వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. అడ్డుగా వచ్చిన బైకును తప్పించబోయి ఆటో బోల్తా పడింది. దీంతో స్థానికులు గాయాలైన వ్యవసాయ కూలీలను ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు ప్రాథమిక చికిత్స నిర్వహించారు. తీవ్రంగా గాయాలైన 5 మంది పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తరలించారు. విడపనకల్ పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వైద్యుడికి పోలీస్ కానిస్టేబుల్ వార్నింగ్

▸▸ మొదటి పేజీ తరువాయి

మా చేతికి చెక్కితే నీ అంతు చూస్తానని హెచ్చరించినట్లు అక్కడి సిబ్బంది తెలియజేశారు. కానిస్టేబుల్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన వైద్యులు ఒక్కసారిగా కంగుతిన్నారు. దీంతో ఒక్కసారిగా అక్కడే ఉన్న వివిధ వైద్యులు అక్కడికి చేరుకొని పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఓపిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రోగుల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తే ఇష్టానుసారంగా మాట్లాడి వ్యవహరించడం సరైన విషయం కాదని హెచ్చరించారు.

### గతంలోనూ ఇదే తంతు.

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోనే గత ఐదు నెలల క్రితం ఓ కానిస్టేబుల్ కిడ్నీ సంబంధిత వైద్యుడు రంగస్వామి పై ఇష్టానుసారంగా వ్యవహరించిన తీరు మరువకముందే ఇలాంటి సంఘటన మరొకటి చోటు చేసుకోవడం తీవ్ర దుమారం రేపింది. గతంలోనూ ఆ కానిస్టేబుల్ వ్యవహారంపై జిల్లా ఎస్పీ వరకు వెళ్లి అతనిని సస్పెండ్ చేసిన సంఘటన కూడా చోటు చేసుకుంది. మరోసారి సదరు కానిస్టేబుల్ను సస్పెండ్ చేయాలని వైద్యులు డిమాండ్ చేస్తున్నారు. ఏకంగా వైద్యుడిపై దౌర్జన్యానికి పాల్పడిన తీరు తీవ్ర దుమారం రేపిన నేపథ్యంలో అతనిని సస్పెండ్ చేయాలని వైద్యులు కోరుతున్నారు.

### వైద్యుల తీవ్ర అసంతృప్తి

కానిస్టేబుల్ వైద్యుడిపై ఇష్టానుసారంగా మాట్లాడిన అంశం ప్రస్తుతం అనంతపురం నగరంలో తీవ్ర దుమారం రెపింది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు సదరు ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా 'గేట్స్ కళాశాల' వార్షికోత్సవం



గుత్తి, మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు 24వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా డైరెక్టర్ వీకే శ్రీవాణి, మేనేజింగ్ డైరెక్టర్ రఘునాథరెడ్డి, కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ రఘునాథ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణ, సత్ప్రవర్తనను కలిగి ఉండాలన్నారు. అంతేగాకుండా శాస్త్ర సాంకేతికత రంగంలో మార్పులను గమనించి కొత్త ఆవిష్కరణలు చేసే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అయన కోరారు. భవిష్యత్తు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ పైనే ఆధారపడి ఉందని విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ పైన పట్టు సాధించాలని కొనియాడారు. అంతేకాకుండా ఈ సంవత్సరం "ఇయర్ ఆఫ్ ఏఐ" అని ప్రకటించారు ఏఐ కి సంబంధించిన రీసర్చ్ సెంటర్ కూడా ప్రారంభించామని చెప్పారు. విద్యార్థుల అభివృద్ధి కొరకు అనువైన వాతావరణం, సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థులు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఏఓ ఇంతియాజ్ భాష, కోఆర్డినేటర్లు డాక్టర్ ఆర్చిక్ ప్రవీణ్, మోహన్ దాస్, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో మండల పూజ

### పూజలో పాల్గొన్న బ్రహ్మశ్రీ శీరంగం సరున్మోహన్ తంత్రి





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక శ్రీ మంజునాథ స్వామి దేవస్థానంలో ఫిబ్రవరి నెల 17వ తేదీ ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ధ్వజస్తంభ ప్రతిష్ట అయిన తర్వాత 41 రోజులు పూజల అనంతరం శుక్రవారం మండల పూజ బ్రహ్మశ్రీ శీరంగం సరున్మోహన్ తంత్రి చేతుల మీదుగా శుక్రవారం ఉదయం మంజునాథ స్వామి దేవాలయంలో మహాగణపతి హోమం, మృత్యుంజయ హోమము, మహాసుదర్శన హోమములు శ్రీ మంజునాథ స్వామి వారికి అభిషేకాలు పంచామృత అభిషేకము విశిష్ట నవగ్రహ పూజ నిర్వహించి మండల పూజ ఘనంగా నిర్వహించారు. అనంతరం కేరళ పండితుడు మాట్లాడుతూ త్వరలో మండల పరిధిలోని నరసాపురం దుర్గమ్మ దేవాలయంలో ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అలాగే నవంబర్ 22న కోయంబత్తూర్ లో మహా కుంభ పూజలు 14 రోజులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు పాపిరెడ్డి భార్య రామలక్ష్మమ్మ కుమారులు జయ చంద్ర రెడ్డి, రవీందర్ రెడ్డిలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు, శ్రీ మంజునాథ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ సహాయకురాలు అనారోగ్యంతో మృతి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో లత్తవరం గ్రామ రెవెన్యూ సహాయకురాలుగా పని చేస్తున్న జయమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెంది. ఉరవకొండ తాసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా ఆర్ఐ రామకృష్ణ, వీఆర్వోలు షేక్షావలి, నాగన్న, గ్రామ రెవెన్యూ సహాయకులు పెద్దన్న, రవి, గణేష్, సురేష్ బాబు, సుంకన్న, ఓబులేసు, కార్యాలయ సిబ్బంది శర్మస్ తో కలిసి మృతదేహాన్ని సందర్శించారు. వీఆర్ఏ భౌతిక కాయానికి నివాళులర్పించి, మృతురాలు కుటుంబ సభ్యులను ఓదార్చారు. స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప, వంకలపాటి మోహన్, పంచాయతీ కార్యదర్శి ఆశిర్ బాబు, గ్రామ సర్వేయర్ సురేంద్ర, వ్యవసాయ సహాయకులు గోపాల్ నాయక్ మృతురాలి స్వగృహానికి వెళ్లి వీఆర్ఏ భౌతిక కాయానికి నివాళులర్పించారు. రెవిన్యూ శాఖ తరపున రూ.25వేలు,తెదేపా నాయకులు బోధపాటి గోవిందప్ప తన వంతు సాయంగా రూ.5వేల నగదు సాయాన్ని అంతిమ సంస్కారాల కోసం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

## అనంతేశ్వర స్వామి దేవాలయంలో కొనసాగుతున్న వసంత నవరాత్రి మహోత్సవాలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : శ్రీ శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమం మహిళా మండలి వారిచే అనంతేశ్వర స్వామి దేవాలయంలో వసంత నవరాత్రులు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆరవ రోజు శుక్రవారం సాయంత్రం 6 గంటల నుండి సామూహిక పారా యణాలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చన మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను వినియోగించారు. కార్యక్రమంలో మహిళలు భక్తులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

### త్రుటిలో రైతుకు తప్పిన ప్రమాదం



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల పరిధిలోని కమ్మూరు గ్రామంలో రైతు బ్యాళ్ళ నారాయణస్వామికి చెందిన ఆవు విద్యుత్ షాక్ కు గురై శుక్రవారం మృతి చెందింది. గురువారం రాత్రి కురిసిన వర్షానికి ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు మీద మోకాలు ఎత్తులో వర్షపు నీరు నిలువ నిలిచిపోవడంతో విద్యుత్ స్తంభం ఉండే ప్రాంతంలో వేపుగా పెరిగిన వేపచెట్టు ఉన్న కారణం చేత ఈ ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రతి రోజు నాలుగు లీటర్లు పాలు ఇస్తున్న ఆవు తన చేతులతో గడ్డివాము దొడ్లో కట్టేయడానికి తీసుకెళుతుండగా వేపచెట్టు మొదలు ముట్టుకోగా విద్యుత్ షాక్ తగిలిందని రైతు నారాయణ స్వామి వాపోయాడు. విద్యుత్ తీగలున్న వేపచెట్టు మొదలన్ని ముట్టుకోగా రైతు కింద పడిపోయాడని, కొద్దిసేపటికి రైతు ఆ షాక్ నుండి కోలుకోగా ఆవు అప్పటికే నీళ్లలో పడి మృతి చెందిందని గ్రామ సర్పంచ్ రంగారెడ్డి తెలిపారు. కరెంటు లైన్ మెన్ రవికుమార్ అక్కడికి చేరుకొని విద్యుత్ స్తంభంలో ఇరుక్కుపోయిన వేప చెట్టు కొమ్మలను కట్ చేశారు. రైతు బ్యాళ్ళ నారాయణస్వామికి త్రుటిలో తప్పిన ప్రమాదం గురించి ప్రాణాపాయం తప్పిందని గ్రామస్తుల ఆనందం వ్యక్తం చేశారు. అయితే సీసీ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ అజ్ఞానంతో ప్రజలు వేపచెట్టు కొమ్మల్ని కొట్టనీయకుండా ట్రాన్స్ కో లైన్ మెన్ ను అడ్డగించిన నేపథ్యంలో ఈరోజు విద్యుత్ షాక్ కు గురై ఒక మూగ ప్రాణం ఆవు మృతి చెందిందని, మనిషి ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డాడని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం పశు వైద్యాధికారి ఆవుకు పోస్టుమార్టం నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు.

# లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై విస్తృతస్థాయి సమీక్షా సమావేశం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు ఆర్డీవో కార్యాలయం నందు ఆర్డీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో గర్భస్థ లింగ, గర్భస్థ పిండ, లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై విస్తృతస్థాయి సమీక్షా సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ యుగంధర్, గైనకాలజిస్ట్ డాక్టర్ సుజాత, రేడియాలజిస్ట్ డాక్టర్ పవన్ కుమార్, పీడియాట్రిషన్ డాక్టర్ రామాంజనేయులు, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత బాయ్, పిపీ యూనిట్ మెడికల్ ఆఫీసర్లు భూషణం ఏవో ఆర్డిఓ ఆఫీస్, స్వచ్ఛంద సంస్థ వారు రమేష్ రాధా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ముఖ్యంగా మన డివిజనల్ స్థాయి మండల్ స్థాయి మరియు గ్రామాల స్థాయిలో ఈ లింగ వివక్షత పై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. అలాగే సెక్స్ రేషియో తక్కువగా ఉన్న మండలాలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు యాక్షన్ ప్లాన్ రెడీ చేసి అక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి నోడల్ ఆఫీసర్లు బాధ్యత తీసుకొని ఆశాలు మరియు ఎ ఎన్ఎం అవగాహన కల్పించాలని తెలిపారు. విస్తృతంగా ప్రైవేట్ స్కాన్ సెంటర్ల పై నిఘా ఉంచాలని అలాగే తనిఖీలు చేపట్టాలని తెలియజేశారు. గర్భ నిరోధక మాత్రలు డ్రగ్ స్టోర్స్ షాపు నందు



యాతెచ్చగా అమ్ముతున్నారు వీటిపై ప్రత్యేక నిగా ఉంచాలని తెలిపారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు, టౌన్ సంబంధించినటువంటి మున్సిపాలిటీ పరిది ఉన్నటువంటి ఒక జడ్పీ హెచ్ ఎస్ స్కూల్సు కే జీ బీవీ స్కూల్స్ మరియు మోడల్ స్కూల్స్ విద్యార్థుల ఆడపిల్లలకు ఈ లింగ వివక్షత మీద మరియు ఈ బాల్యవివాహాల నిరోధక చట్టంపై అవగాహన కల్పించి ఈ లింగ వివక్షత వల్ల జరిగే అనర్ధాలు, ఏ విధంగా ఈ అసమానతలకు గురై తుందో వీటన్నిటిని వివరించడం తద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత డిపార్ట్మెంట్స్ ద్వారా కూడా ప్రతి డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్, ఐసీడీఎస్, ఎడ్యుకేషన్ మరియు గ్రామ వార్డ్ సచివాలయం యొక్క సహకారంతో ఈ లింగ వివక్షతను, బాల్య వివాహాలను ఆపటానికి అందరూ ప్రయత్నం చేసి ఈ సమాజంలో ఉన్నటువంటి ఈ సాంఘిక దురాచారాలను రూపుమాపాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా విభాగం నుంచి సత్యనారాయణ వేణుగోపాల్ ఆరోగ్య విద్య బోధకులు పాల్గొన్నారు.

# రామదండుగా కదులుదాం... పురుషోత్తముడి సేవలో పునీతులవుదాం..

## 6న శ్రీరామనవమిని పురస్కరించుకొని మెగా బైక్ ర్యాలీ

## జయప్రదం చేయాలని శ్రీరామ ఉత్సవ కమిటీ కన్వీనర్ దూపకుంట్ల శబరి వరప్రసాద్ పిలుపు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రామ దండుగా కదులుదాం... పురు షోత్త ముడి సేవలో పునీతుల వుదాం. శ్రీరామ నవమిని పురస్కరించుకొని తలపెట్టిన మెగా బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని శ్రీరామ ఉత్సవ కమిటీ కన్వీనర్ దూపకుంట్ల శబరి వరప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో ఆయన భవాని రవికుమార్ తో కలిసి మాట్లాడారు. శ్రీరామనవమి సందర్భంగా ఈనెల 6వ తేదీన విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రథ యాత్ర, భారీ బైక్ ర్యాలీని నిర్వహించ తలిపెట్టామన్నారు. సద్గుణ సంపన్నుడు.. అందరి ఆరాధ్య దైవం శ్రీరామచంద్రుడి జన్మోత్సవం సందర్భంగా అనంతపురం జూనియర్ కళాశాల నుండి ఆదివారం ఉదయం ఈ భారీ బైక్ ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. హిందూ బంధువులందరూ అత్యధిక సంఖ్య లో పాల్గొని హిందువుల ఐక్యతను చాటి శ్రీ సీతారాముల వారి కృపనకు పాత్రులు కావాలని కోరారు. గడప లోపల కులం.. గడప దాటితే హిందువులం.. నినాదంతో తలపెట్టిన ఈ భారీ మెగా బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీరామనవమి ఉత్సవ కో కన్వీనర్లు గల్లా హర్ష, లోకేపల్లి విశ్వనాథ్ రెడ్డి, కోశాధికారి హితేన్ జైన్, కమిటీ సభ్యులు శ్రీనివాసులు, అజేష్ యాదవ్, అట్టే నరేంద్ర, కిషోర్ నాయుడు, మల్లికార్జున, తోట సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ద్విచక్ర వాహన చోదకుడు హెల్మెట్ ధరించి సేఫ్‌గా ప్రయాణం చేయండి

## కూడేరు యు.పి.ఎస్ సి.ఐ రాజు



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల కేంద్రం లోని కూడేరు –అనంతపురం జాతీయ రహదారి పై శుక్రవారం వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా కూడేరు సిఐ రాజు మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు హెల్మెట్ ధరింపు ప్రాముఖ్యతపై వాహనదా రులకు అవగాహన కల్పించి నట్లు తెలిపారు. హెల్మెట్ ధరింపు ప్రాముఖ్యతపై వాహనచోదకులకు అవగాహన చేశారు. కూడేరు– అనంతపురం రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టి హెల్మెట్ పై చైతన్యం చేయడంతో పాటు రోడ్డు భద్రత నిబంధనల అమలుపై దృష్టి సారించారు. ఓవర్లోడింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రంకన్ డ్రైవ్ , సెల్ ఫోన్ డ్రైవింగ్, తదితర ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని... రోడ్డు సేఫ్టీ ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు ఈ కార్యక్రమంలో కూడేరు సిఐ రాజుతోపాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# స్పాంజేరియన్ క్రషర్ యూనిట్లను తనిఖీ చేసిన కాలుష్య నియంత్రణ అధికారులు

▸▸ మొదటి పేజీ తరువాయి

మినరల్స్ స్పాంజేరియన్ క్రషర్ యూనిట్ల యాజమాన్యం ఎలాంటి నిబంధనలు పాటించకుండా వీటిని నడుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో వీఎస్ఆర్ గ్రూపు యజమాని పనులను నిలిపివేసి, ప్రస్తుతం ఉన్న స్టాకును వేరే ప్రాంతానికి తరలించడానికి సమ్మతించారని కాలుష్య నియంత్రణ ఏఈ క్రిష్ణారెడ్డి తెలిపారు. అలాగే మిగిలిన ఇద్దరు యజమానులు నిన్న వర్షం పడడంతో క్రషర్లను నిలిపివేసినట్లు తెలిపారు. అయినా వారు అందుబాటులోకి రాలేదన్నారు. వీరందరికీ నోటీసులు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో జరిపిన విచారణ పై ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అనలిస్ట్ మహేష్. ఫీల్డ్ మ్యాన్ చల్లా ఈశ్వరయ్య తో పాటు ఓబులాపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా గొడసలపల్లి హనుమంతరెడ్డిని నియమించిన పార్టీ అధిష్టానం

## ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలిపిన హనుమంత రెడ్డి



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా నామినేట్ పదవుల జాతర కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్గా గొడసలపల్లి చెందిన ఉండాలా హనుమంత్ రెడ్డి పార్టీ అధిష్టానం నియమించినట్లు ఓ ప్రకటన జాబితాలో తెలిపారు. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడుగా, కొనసాగుతున్నందుకు తనపై నమ్మకం ఉంచి పదవి ఎన్నికకు సహకరించిన రాయదుర్గం శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 7నుండి ఇంటర్ కాలేజీ ప్రవేశాలు – ప్రిన్సిపాల్ ఆంజనేయులు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 2025 – 26 సంవత్సరానికి గాను కళాశాలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆంజనేయులు మాట్లాడుతూ పదో తరగతి ధృవపత్రాలపై బైపిసి ఎంపీసీ సీఈసీ ఎం బైపీసీ, ఎస్ ఇసీ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులు ఒకేషనల్ ఈ గ్రూపులో జాయిన్ అవ్వచ్చు అని తెలిపారు. అలాగే ఈ గ్రూపుల ప్రవేశాల కొరకు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు ఆధార్ కార్డు, మరియు 10వ తరగతి హాల్ టికెట్, ఫోటోలను తీసుకురావాలని తెలిపారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు కళాశాలలో తరగతులు ప్రారంభమైనవి. అలాగే విద్యార్థులకు మధ్యాహ్న భోజనము పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, రికార్డ్స్ పోటీ పరీక్షలకు సరిపడా మెటీరియల్స్ అందిస్తున్నట్లు ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీ వరకు తరగతులు నిర్వహించి మళ్లీ తిరిగి వేసవి సెలవులో అనంతరం జూన్ 2న ప్రారంభం అవుతాయని కాలేజీ ప్రిన్సిపల్ ఆంజనేయులు తెలిపారు.

# భక్తుల మనోభావాలతో చెలగాటం ఆడొద్దు

## అనవసర ఆందోళన చెందొద్దు

## భక్తులకు సూచించిన విశ్వహిందూ పరిషత్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరగరానిది జరిగిపోయిందని, గత 15 రోజులుగా కొంతమంది పనిగట్టుకుని స్వార్థ రాజకీయ ఉనికి కోసం భక్తుల మనోభావాలతో చెలగాటమాడడం సరికాదని విశ్వహిందూ పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు దేవరెడ్డిపల్లి రాజేష్ మద్దిలేటి సత్యనారాయణ హితవు పలికారు. స్థానిక వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. పూజ చేసే సమయంలో విగ్రహాలు కదులుతున్నందున వాటికి దిగ్బందనం పోసి సరిచేయడం తప్ప ఎటువంటి తప్పిదాలు జరుగలేదని వారు స్పష్టం చేశారు. దీనికి ఎటువంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని భక్తులకు సూచించారు. విగ్రహాల సరిచేసే కార్యక్రమం కొంతమంది ఆధ్వర్యంలో మాత్రమే జరిగినందు వల్ల, దీన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది స్వార్థ పరులు దేవాలయ ప్రతిష్ట హిందూ సంస్కృతి సాంప్రదాయాలను లెక్కచేయకుండా దుష్ప్రచారం చేయడం తగదన్నారు. అయితే ఇలాంటి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో చేయాలని దేవాదాయ శాఖ ఈఓకు విశ్వహిందూ పరిషత్ సూచిస్తోందన్నారు. ఇటీవల సదరు దేవాలయానికి సంబంధించిన ఉపచరిత కుంట కబ్జాకు గురవుతుంటే ఏ ఒక్కరాజకీయ నాయకుడు కూడా స్పందించక పోవడం భాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కోశాధికారి మాదుగుండె మల్లికార్జున, భజరంగ దళ్ సంయోజక్ తట్టే నగేష్ , సత్సంగ్ ప్రముఖ ఘటకారి సాయిప్రసాద్, ఉపాధ్యక్షులు వగ్గా ఆంజనేయులు, మహేష్, దొడగట్ట తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కోసం పాటుపడతాం...

## ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ పరిధిలోని కురుగుంట గ్రామం లో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ – 2, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ సర్వీస్ స్కీం స్పెషల్ క్యాంప్ లో భాగంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై అవగాహన ర్యాలీ, పరిసరాల పరిశుభ్రతను అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారిని ఎం. విష్ణు ప్రియ మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ లో భాగంగా కురుగుంట గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తూ స్థానిక పార్కు గ్రౌండ్ను శ్రమదానంతో విద్యార్థులంతా పరిశుభ్రం చేశారు. అలాగే ఇక్కడున్న ప్రజలకు తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు తెలియపరుస్తూ పాల్గొన్న యువతతో పరిశుభ్రతపై గట్టిగా నినాదాలు చేస్తూ వీధులన్నీ తిరగారు. విద్యార్థులతో స్వర్ణాంధ్ర స్వచ్యాంధ్రపై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. కార్యక్రమానికి విద్యార్థులు ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి. ప్రిసిల్లా, బోయ రాశి, ఇండియన్ రెడ్ క్రాస్ వాలంటీర్ కే .మహేంద్ర ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సంతోష్ నాయక్, తిప్పేస్వామి,అభిషేక్ నాయక్ , మురళీకృష్ణ,హరిత,వెంకట సాయి, ప్రశాంత్, శ్రీకాంత్,భవాని సంధ్య, గాయత్రి, ఎవెంజల్ తదితర ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణంకు భారీ విరాళాలు



**కూడేరు మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ సంగమేశ్వరస్వామి దేవస్థానం నందు పుట్టుశిలలుగా వెలసిన జోడులింగాల శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానంలో నూతన రథం నిర్మాణానికి భారీ ఎత్తున విరాళాలు భక్తులు అందజేస్తున్నారు. కూడేరు గ్రామానికి సంబంధించిన బోయతిక్కన్న గారి బోయ నల్లమ్మ భర్త బి. రామకృష్ణ రూ.25,116/– లు, చాకలి సంగమ్మ భర్త చాకలి శంకర్ రూ. 25,116/– లు, అదే విధంగా ఇదే గ్రామానికి చెందిన ఎడమల లక్ష్మక్క మనముడు ఎడమల శ్రీరాములు రూ. 5000/– లు శుక్రవారం రథ నిర్మాణ నిర్వాహకులు కరణం నాగరాజు కూ అందజేశారు. ప్రసన్నపార్వతీ పరమేశ్వరుల బ్రహ్మోత్సవాలు తోపాటు ఈ నెల 12వ తేదీన రథోత్సవం జరుగును. మొదట ఉదయం11.%ా%5 నిమిషాలకి మడుగుతేరు, సాయంత్రం రథోత్సవం 5.30 నిమిషాలకు జరుపుతారని గ్రామ పెద్దలు తెలిపారు. అలాగే ఈనెల13న స్వామివార్ల ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు, టెంకాయ విసురుడు కార్యక్రమం ఉంటుంది. అలాగే పరస జరుపబడును.14వ తేదీ స్వామివార్ల వసంతోత్సవం జరుగును. దీంతో శ్రీ సంగమేశ్వరస్వామి తిరునాళ్లు పూర్తవుతాయని , గ్రామ పెద్దలు వివరించారు. కొత్త రథం తయారు చేయడానికి సహకరించిన విరాళాలు ఇచ్చే దాతలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, నూతన రథ నిర్మాణ నిర్వాహకులు కరణం నాగరాజు పేర్కొన్నారు.

# అనంత అభివృద్ధిలో.. వినూత్నం వినోద్ కుమార్ !









**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా అభివృద్ధిలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వినూత్నం. తన దైన స్టైల్ లో ఎక్కడికక్కడ సమస్యలను ముందుగానే గుర్తిస్తూ పరిష్కారానికి కృషి చేస్తూనే కరువు జిల్లా అనంతను అభివృద్ధి వైపు నడిపిస్తున్నారు జిల్లా కలెక్టర్. జిల్లా కలెక్టర్ అంటే జిల్లాకు ప్రథమ పౌరుడు.. జిల్లా సర్వోన్నతాధికారి, జిల్లా మేజిస్ట్రేట్.. ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాలను, ఆశయాలను, ఆకాంక్షలను, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఉత్తమమైన పరిపాలన అందించేందుకు జిల్లా కలెక్టర్ అత్యంత కీలకమైనవారు. అలాంటి ముఖ్యమైన జిల్లా కలెక్టర్ పదవీ బాధ్యతలను స్వీకరించి సంవత్సరకాలం పేదల సేవలో అర్థవంతంగా.. సమర్థవంతంగా పూర్తి చేసుకోవడం అభినందనీయం. అనంతపురం జిల్లా కలెక్టర్‌గా డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ బాధ్యతలు స్వీకరించి నేటితో (ఏప్రిల్ 5 వ తేదీకి) ఏడాది కాలం పూర్తి అయ్యింది.

- 2024 ఏప్రిల్ 5వ తేదీ.. అనంతపురం జిల్లా కలెక్టర్ గా డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ బాధ్యతలు స్వీకరించారు. ఆ సమయంలో జిల్లాలో సార్వత్రిక అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు జరుగుతుండగా.. మధ్యలో సవాలుగా నిలిచే అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఈసీ ఆదేశాలతో బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ తక్కువ సమయం ఉన్నప్పటికీ రాత్రింబవళ్లు కష్టపడి జిల్లాలో ఎన్నికలను సమర్థవంతంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల మన్ననలతో పాటు.. ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా ఈసీఐ అవార్డును గవర్నర్ చేతులమీదుగా ఇటీవల అందుకున్నారు. జిల్లా కలెక్టర్ గా తొలి అడుగులోనే ఎన్నికలను విజయవంతంగా నిర్వహించి అందరికీ ఆదర్శప్రాయంగా మారారు.

## "అనంత" జిల్లా పరిపాలనపై పట్టు సాధించిన కలెక్టర్ :

- సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్ అనంతరం జిల్లా పరిపాలనపై అనతికాలంలోనే క్రమేణా పట్టు సాధించి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారు. జిల్లా కలెక్టర్ అంటే ఏసీ గదుల్లోనే ఉంటారు అనేదాన్ని చెరిపివేశారు. తొలిసారి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించినా అన్ని శాఖలపై పట్టు సాధించారు. జిల్లాలో దాదాపు 120 ప్రభుత్వ శాఖలు ఉండగా.. ప్రతి శాఖపైన సమీక్ష నిర్వహిస్తూ ప్రగతి ఫలాలను అర్హత కలిగిన లబ్ధిదారులు, ప్రజలకు అందించేందుకు అనునిత్యం చర్యలు తీసుకున్నారు. జిల్లాలోని 32 మండలాలకు ప్రత్యేక అధికారులను, నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారి నియమించడం చేశారు. వారు మండల, నియోజకవర్గ అధికారులతో సమన్వయం చేసుకొని పరిపాలనను మరింత సులభతరం చేసేందుకు చర్యలు తీసుకున్నారు.

## వినూత్న ఆలోచనలకు రూపకర్త :

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ వినూత్న ఆలోచనలకు రూపకర్తగా నిలిచారు. జిల్లాలో గతంలో ఎన్నడూ అమలు చేయని విధంగా కార్యక్రమాలను అమలు చేసి అందరికీ ఆదర్శప్రాయంగా మారారు.
- అనంతపురం కలెక్టరేట్‌లో పాలిచ్చే తల్లుల కోసం 'అనంత మమతా నిలయం' ఏర్పాటు చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి కలెక్టరేట్ కు వచ్చే మహిళలకు, ఉద్యోగులకు పాలిచ్చే తల్లుల కోసం అన్ని రకాల వసతులతో ఇది ఏర్పాటు చేయడం మహిళలకు, చిన్నారులకు ఎంతగానో ఉపయోగపడుతోంది. దీని ఆదర్శంగా తీసుకుని ఇతర జిల్లాల్లోనూ ఈ తరహా గది ఏర్పాటు చేసే ఆలోచనలకు శ్రీకారం చుట్టింది.
- అనంతపురం కలెక్టరేట్ లోనే 'పదవీ విరమణ ఉద్యోగుల ఆత్మీయ అభినందన సన్మాన సభ' కార్యక్రమాన్ని నిర్వహించి పదవీ విరమణ చేస్తున్న అధికారులు, సిబ్బందిని ఘనంగా సత్కరించి వారికి జీవితకాలం గుర్తుండేలా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.
- 'తల్లి పేరు మీద ఒక చెట్టు' కార్యక్రమం కింద తల్లి గౌరవార్థం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.
- "అనంత ఆణిముత్యాలు" ఎడ్యుకేషనల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ కింద ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు సహాయం అందించేందుకు నిర్ణయించి పలువురు ఎస్సీ, ఎస్టీ, బీసీ, నిరుపేద విద్యార్థుల చదువులకు జిల్లా కలెక్టర్ అండగా నిలుస్తున్నారు.
- కలెక్టరేట్లో మాత్రమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, జిల్లాలో మాత్రం అన్ని నియోజకవర్గ కేంద్రాల్లోనూ పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని చేపట్టి ఇతర జిల్లాలకు కూడా జిల్లా కలెక్టర్ ఆదర్శప్రాయంగా మారారు.
- 'అనంత అభ్యాసం' పేరుతో వివిధ విషయాలపై సంబంధిత అధికారులకు అవగాహన కోసం శిక్షణ తరగతులు నిర్వహిస్తూ ప్రభుత్వ అధికారుల పనితీరు మెరుగుపరిచేందుకు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు.
- ఆల్ ఇండియా రేడియో స్టేషన్లో "అనంత మిత్ర" కార్యక్రమాన్ని ప్రతి నెల 2, 4వ గురువారాలు ఏర్పాటు చేసి వివిధ శాఖల పరిధిలో సమస్యలను తెలుసుకుని నేరుగా ప్రజలకు సమాధానాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తున్నారు.
- 'ఎటర్నల్ అనంత' కింద పర్యాటక రంగం అభివృద్ధి కోసం మూడు క్లస్టర్లను ఏర్పాటు చేశారు.
- 'స్వచ్ఛ అనంత – శుభ్ర అనంత' కింద జిల్లాను పరిశుభ్రంగా మార్చేందుకు జిల్లా కలెక్టర్ అన్ని చర్యలు తీసుకున్నారు.
- జిల్లాలో 46 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంకుని జిల్లా కలెక్టర్ తయారు చేశారు. రాష్ట్రంలో ల్యాండ్ బ్యాంకుని తయారుచేసి అందించిన మొట్టమొదటి జిల్లా అనంతపురం జిల్లాగా నిలిచింది.
- జిల్లాలో ఎన్టిఆర్ భరోసా పెన్షన్ల పథకం ద్వారా ప్రతినెలా 2.79 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు 123.79 కోట్ల రూపాయల నిధులను సకాలంలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పెన్షన్ల పంపిణీలో రాష్ట్రంలోనే జిల్లా 1వ స్థానంలో నిలిచేందుకు చర్యలు చేపట్టారు.
- ఉద్యాన పంటల ఉత్పత్తుల ఆదాయం వల్ల కోస్తా జిల్లాలను అధికమించి జీవీఏ ( గ్రోస్ వాల్యూ అడిషన్) ఆదాయంలో రాష్ట్రంలో కోస్తా జిల్లాల కంటే అగ్రస్థానంలో మన జిల్లా నిలిచేందుకు జిల్లా కలెక్టర్ కృషి చేశారు. ఈ అంశాన్ని స్వయానా ముఖ్యమంత్రి ఇటీవలి కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ప్రస్తావించి జిల్లా కలెక్టర్‌ను అభినందించారు.
- సిఎం సూచించిన పీ -4 సాయంతో జిల్లా వార్షిక తలసరి ఆదాయం రూ. 4 లక్షలకు పెంపుదల లక్ష్యంగా పని చేస్తున్నారు.
- సోలార్ విద్యుత్ ఉత్పత్తి లో మన జిల్లా అగ్రస్థానంలో నిలిచేందుకు చర్యలు చేపట్టారు.
- పీఏబిఆర్ స్టోరేజ్‌ను 11 టిఎంసిలకు పెంపుదల చేసేందుకు, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు, ఉపాధి హామీ జల శక్తి పథకం కింద లక్ష ఫార్మ్ పాండ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు.
- వీటితోపాటు అనేక నూతన కార్యక్రమాలు అమలు చేసేందుకు, జిల్లాను అభివృద్ధి బాటలో నడిపేందుకు జిల్లా కలెక్టర్ ఎంతగానో కృషి చేస్తున్నారు.

## ప్రభుత్వ పథకాలపై నిత్యం సమీక్ష

- రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ నిత్యం సమీక్ష నిర్వహిస్తున్నారు. జిల్లాలోని 120 శాఖల పరిధిలో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేసేలా, పథకాల ఫలాలు పేదలకు అందేలా సమీక్షలు, వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ చేస్తున్నారు. ఆయా ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలులో జిల్లాను టాప్–6 లో ఉంచేలా, జిల్లాను ప్రగతి బాటలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## మారుమూల గ్రామాలకు పయనం :

- సాధారణంగా నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో జరిగే కార్యక్రమాలకు, అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ హాజరవుతుంటారు. అయితే జిల్లాలో ఇప్పటివరకు ఎవరు వెళ్లలేని మారుమూల గ్రామాలకు, సరిహద్దు ప్రాంతాల గ్రామాలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ వెళ్తున్నారు. అక్కడ అభివృద్ధి పనులను, కార్యక్రమాలను ప్రారంభిస్తూ.. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని వాటిని తక్షణమే పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు.

## రాష్ట్రానికే ఆదర్శంగా అనంత ఉద్యాన సమ్మేళనం:

- అనంతపురం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపించేందుకు జిల్లా కలెక్టర్ అహర్నిశలు శ్రమిస్తూ అనంతపురం జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టడానికి కృషి చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్, పరిశ్రమల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీ టిజి. భరత్ సహకారంతో జిల్లాలో పరిశ్రమలు, నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయడం, 544–డి జాతీయ రహదారులు, గ్రామీణ రహదారులను అభివృద్ధి , నిరుపేదలకు ప్రభుత్వ ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా జిల్లా కలెక్టర్ పనిచేస్తున్నారు. అనంతపురము





జిల్లా ప్రగతికి, సంక్షేమాభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించిన ఆదేశాల మేరకు, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం పథకాలను ప్రజా ప్రతినిధులు, ప్రజలు, ఉద్యోగులు అందరి సహకారంతో అట్టడుగున ఉన్న చివరి నిరుపేద లబ్దిదారుల వరకు పారదర్శకంగా, సమర్ధవంతంగా, సత్వరమే అందించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తోంది.



## పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకోండి..

**– సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవంలో వక్తలు**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : విద్యార్థులు పట్టదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సెయింట్ ఆన్స్ స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ సెల్వ మేరీ సూచించారు. శుక్రవారం అనంతపురం రూరల్ మండలం కళ్యాణదుర్గం రోడ్డులోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు చదువు, క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, పథకాలను అందజేసి ప్రోత్సహించారు. ముఖ్య అతిథులుగా కక్కలపల్లి పంచాయతీ మూడవ సచివాలయ కార్యదర్శి పవన్ కుమార్ హాజరై విద్యార్థులకు ప్రశంస పత్రాలు, పథకాలు అందచేసి మాట్లాడుతూ విద్యార్థులు చదువు మీద బాగా దృష్టి పెట్టి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సెయింట్-ఆన్స్ ప్రిన్సిపల్ సిస్టర్ సెల్వా మేరీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, చదువులోనూ, క్రీడారంగంలోనూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకొని ఉత్తమ బహుమతులు తెచ్చుకోవాలని సూచించారు. అనంతరం స్కూల్ ఉపాధ్యాయులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. బహుమతుల ప్రధానోత్సవం సందర్భంగా విద్యార్థులు చేసిన డాన్స్, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంత అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ,ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

## వరిపంటను పరిశీలించిన అధికారులు



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలోని శ్రీ రంగ రాయల చెరువు ఆయకట్టు కింద సాగు చేసిన వరి పంట అకాల ఈదురు గాలులకు,వర్షానికి నేల కొరిగింది విషయం తెలుసుకున్న మండల తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య, మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ వరిపంటను పరిశీలించారు.దాదాపు 120 ఎకరాలలో వరి పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక నష్ట అంచనా నివేదిక పంపినట్లు వారు తెలియజేశారు. శింగనమలతో పాటు జూలాకాలువ, కొరివిపల్లి, కల్లుమడి తదితర గ్రామాలలో వరి పంట నెలకొరిగి నష్టం వాటిల్లిందని తెలియజేశారు.పంటనష్టాన్ని జిల్లా అధికారులకు నివేదిక పంపిస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉరవకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్ కు చెందిన 68 సెంట్ల స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న బుశెట్టి గోవింద శెట్టి, దండా నారాయణ స్వామిలపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాధికకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ రిజిస్ట్రేషన్ వ్యక్తులపై చర్యలు తీసుకొని హాస్టల్ స్థలాన్ని కాపాడాలని వారు డిడిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎర్రిస్వామి, దళిత సంఘాల నాయకులు మధు, సాకే హరి, ఎల్లన్న, ఓబులేసు, ఆనంద్, రేగులకుంట రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## పూసల కాలనీలో సమస్యలను పరిష్కరించాలి

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: బుక్కరాయసముద్రం మేజర్ పంచాయతీ కార్యాలయంలోని పూసల కాలనీలో ఉన్న ప్రజల సమస్యలు పరిష్కరించాలని డ్రైనేజీ కాలవల ఏర్పాటు, కలవర్టులు పంచాయతీ కొళాయిలు ఏర్పాటు చేయాలని కోరుతూ సిపిఎం కార్యకర్తలు ధర్నాను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కుల్లాయప్ప, మండల కమిటీ సభ్యులు సి నాగేంద్ర, పూసల పుల్లయ్య, నాగరాజు, చంటి, చెన్నప్ప, రాములమ్మ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కుళ్లాయప్ప మాట్లాడుతూ 2008లో ఏర్పాటైన కాలనీలో ప్రజల సమస్యలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. సరైన డ్రైనేజీ కాలువలు, కలవర్టులు లేవు. మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నది. కాలనీలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నది. ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ధర్నా సందర్భంగా పంచాయితీ సెక్రటరీ శ్రీనివాసులు కి కాలనీ లో ఉన్న సమస్యలపై అర్జీ ఇచ్చారు. పంచాయితీ కార్యదర్శి స్పందించి పూసల కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



## దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేసిన కలెక్టర్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: దివ్యాంగులనే భావనను పక్కన పెట్టి ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని దివ్యాంగు విద్యార్థులకు కలెక్టర్ టీఎస్ చేతన్ సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్వయం ఉపాధి పథకం క్రింద ఆవుల,గొర్రెల పెంపకం, జనరల్ స్టోర్ , ఫోటో స్టూడియో బేకరీ ఏర్పాటుకు జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ ఆంధ్ర ప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ ద్వారా 17 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.38.50 లక్షల విలువ గల రుణాలు, డిగ్రీ మరియు ఇతర వృత్తి విద్య కోర్సులు అభ్యసిస్తున్న 15 మంది విభిన్న ప్రతిభావంతుల విద్యార్థి విద్యార్థిని లకు ల్యాప్ ట్యాప్ లు,13 మంది బధిరులకు టచ్ ఫోన్లు కలెక్టర్ టిఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అందజేశారు. ఒక్క ల్యాప్ టాప్ విలువ రూ.50 వేలు ఉంటుందని వీటిలో చూపు లేని వారు సైతం వినియోగించేలా సాఫ్ట్వేర్ రూపొందించి ఉందన్నారు. జాగ్రత్తగా వినియోగించుకుని చదువులలో అందరికంటే ముందంజలో నిలవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## గర్భిణులకు అన్నదానం



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రతి వారం జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు రమా మణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు,లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ దాదాపు 60 మంది మహిళలకు ఉచితంగా పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమం ప్రతి వారం లాగే యథావిధిగా నిర్వహించడం జరిగింది. కరణం రమానందన్ వారి తల్లి పేరు మీద గర్భిణి లకు భోజనం ఉచితంగా అందజేయడం నా అదృష్టం అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్ మిత్ర మండలి బృందం పాల్గొన్నారు.

## ఘనంగా నారాయణ పాఠశాల గ్రాడ్యుయేషన్




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో ఉన్న నారాయణ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ సెరామని కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలులే రేపటి పౌరులు, రేపటి పౌరులే దేశాన్ని నిర్మించే రథసారథులు, అలాంటి వారిని తయారు చేసే యంత్రాలే ఉపాధ్యాయులు అని అన్నారు. నారాయణ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికి క్రమశిక్షణతో కూడిన విద్యను అందించే ఘనత నారాయణ పాఠశాలదే అని, నారాయణ పాఠశాలలో చదివిన విద్యార్థులు అందరూ భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో స్థిరపడతారని తెలియజేశారు. అనంతరం నర్సరీ, పీఎస్1 మరియు పీఎస్2 పిల్లలకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్ లు మరియు మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, ఏఓ ముత్యాలన్న, అకాడమిక్ డీన్ లు జగదీశ్ రెడ్డి, తౌసిఫ్, వైస్ ప్రిన్సిపాల్ లు శిల్పా, రేణుకా, తస్విన్, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ ఆఫ్రీన్ ఫాతిమా, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉపాధి సిబ్బందితో ఎంపీడీవో సమావేశం



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండల నూతన సాంకేతిక సహాయకులుగా, కంప్యూటర్ ఆపరేటర్ గా బాధ్యతలు చేపట్టిన సిబ్బందితో శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పోలప్ప సమీక్ష సమావేశం నిర్వసించారు. సమావేశంలో గ్రామ పంచాయతీ ల వారీగా ఫారం పాండ్లు నిర్మాణం, పశువుల తొట్టెల నిర్మాణం, పంట కాలువలు పనులు ముమ్మరంగా చేపట్టాలని సూచించారు. ఉపాధి పనుల్లో కూలీలు అధిక శాతం పాల్గొనేలా గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో హారున్ రషీద్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ

కదిరి రూరల్, మేజర్ న్యూస్ : పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు పాలిటెక్నిక్ లో ప్రవేశ పరీక్షకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రమా తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల రెండో తేదీ నుంచి అధ్యాపకులచే శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ కాలంలో స్టడీ మెటీరియల్ అందజేస్తున్నామని, ఈ నెల 30న ప్రవేశ పరీక్ష ఉంటుందని దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

## చంద్రబాబును కలిసిన రామలింగారెడ్డి



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : అమరావతి సచివాలయం ఛాంబర్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి.

## నేటి నుండి జంబుకేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



రాయదుర్గం, మేజర్ న్యూస్ : రాయ దుర్గం పట్టణం కోటలో వెలిసిన శ్రీ జంబు కేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నేటి (శనివారం) నుండి ప్రారంభం అవుతున్నట్లు పురోహితులు రామ కృష్ణ తెలిపారు. శనివారం ధ్వజారోహణతో ఈ ఉత్సవాలు ప్రారంభమై 15వ తేదీ శయనోత్సవంతో ముగియనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 16వ తేదీ గురువారం స్వామి వారి కళ్యాణోత్సవం, 12న బ్రహ్మరథోత్సవం జరుగుతాయని ఆయన తెలిపారు. భక్తులు స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామి కృపను పొందాలని ఆయన కోరారు.

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ వైసీపీ ఆధ్వర్యంలో ముస్లింల భారీ ర్యాలీ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : భారత పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ చట్టం కోట్ల మంది ముస్లిం మైనారిటీల యొక్క భద్రతా, మనోభావాలు, వారి ఆస్తులకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఆ బిల్లును వెంటనే ఉపసంహరించాలని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక వేణు రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్లో ముస్లిం, మైనారిటీలు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ నుండి తహాసిల్దార్ కార్యాలయం వరకు శాంతియుత భారీ ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ తహాసిల్దార్ మైనుద్దీన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మైనార్టీలు పాల్గొన్నారు.

# ఐదేళ్ల జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి ఏదీ?

**-సీఎం చంద్రబాబు రాకతో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది**

**-రొద్దం మండలంలో రూ.4కోట్ల10లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మంత్రి సవితమ్మ**

**పెనుకొండ/రొద్దం, మేజర్ న్యూస్** : సీఎం చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టాక రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని గత ఐదేళ్లలో అభివృద్ధి శూన్యమని మంత్రి సవితమ్మ తెలిపారు. రొద్దం మండలంలోని నల్లూరు గ్రామంలో 2 కోట్ల 80లక్షల రూపాయలతో నల్లూరు నుండి కల్లుకుంట గ్రామానికి వెళ్లే రహదారిలో బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం డిఆర్ కొట్టాల గ్రామం నందు 1 కోటి 30 లక్షల రూపాయలతో డిఆర్ కొట్టాల నుండి దొడగట్టకు వెళ్లే రహదారితో బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి సవితమ్మ భూమి పూజ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతుందని ఒకపక్క సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు కూడా శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. 9నెలల్లో రొద్దం మండలంలో 11 కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీలు, బ్రిడ్జిల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అదేవిధంగా ఎం జె బి స్కూల్ నిర్మాణం కోసం 17.5 కోట్ల రూపాయల నిధులతో పనులు ప్రారంభించామని తెలిపారు. 50 లక్షల రూపాయల నిధులతో ప్రభుత్వ వైద్యశాలలో ఒక నూతన బిల్డింగ్ ప్రారంభించామని, అదేవిధంగా రైతులకు విద్యుత్ అందించాలని ఉద్దేశంతో 3 కోట్ల 50 లక్షల రూపాయలతో దొడగట్టలో సబ్ స్టేషన్ నిర్మాణం పనులు జరుగుతున్నాయని తెలిపారు. పశువుల తొట్టిలను త్వరలోనే నిర్మాణం చేస్తామని, అదే విధంగా మండల వ్యాప్తంగా 44 గోకులం షెడ్ల నిర్మాణ పూర్తి చేశామని తెలిపారు. త్వరలోనే ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయబో తున్నామని, స్కూలు ప్రారంభం కాగానే తల్లికి వందనం కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికి 15, 000 రూపాయలు అందజే స్తామని, రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయబోతున్నామని, మహిళలకు ఉచిత బస్సు కూడా అమలు పరుస్తామని తెలిపారు. అధికారులు, కూటమి నాయ కులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# విజ్ఞానాన్ని పెంపొందించడం కోసమే కంప్యూటర్ ల్యాబ్‌ల ఏర్పాటు





**-గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం**

**-జిల్లా డిటి డబ్ల్యూఓ మోహన్ రామ్, ఐడిబిఐ మేనేజర్ జయప్రకాష్**

**గోరంట్ల, మేజర్ న్యూస్** : విద్యార్థులు విద్యతో పాటు కంప్యూటర్లపై మరింత అవగాహన పెంచుకొని విజ్ఞానాన్ని పెంచుకోవడానికి జిల్లాలో ఆరు గురుకుల పాఠశాలల్లో గురుకులం తో పాటు ఐడిబిఐ బ్యాంక్ శాఖ వారి సహకారంతో కంప్యూటర్ ల్యాబ్ లు ప్రారంభించడం జరుగుతుందని జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ మోహన్ రామ్ మరియు ఐడిబిఐ ధర్మవరం శాఖ మేనేజర్ జయప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ఐడిబిఐ బ్యాంక్ మరియు గురుకులం సహకారంతో కంప్యూటర్ ల్యాబ్ ను ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ల్యాబ్ ను ప్రారంభించడం ద్వారా, కంప్యూటర్ ల నుండి శిక్షణ పొంది, గిరిజన విద్యార్థులకు మరింత జ్ఞానం పొందడానికి అవకాశం ఉంటుందని విద్యార్థులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఉత్తమ డిఆర్పి అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు

**-బెస్ట్ డిఎల్ఎం మేకర్‌గా యం చలపతి**

**-చదరంగం, టేబుల్ టెన్నిస్ ఆటలలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ**

**రొద్దం, మేజర్ న్యూస్** : చిన్నారులకు సైతం చక్కటి బోధన పద్ధతులను సులభ రీతిలో అధ్యాయనం గావించిన ఉపాధ్యాయునికి తగిన గౌరవం ఇచ్చి తగు రీతిలో సన్మానించడం జరిగింది. పెద్ద పిల్లలకు బోధించడమే అతికష్టంగా ఉన్న ఈ రోజులలో చిన్నపిల్లలకు సైతం సులభతర బోధన గావించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడానికి నైపుణ్యతను పెంపొందించి అంగన్వాడీలను తర్ఫీది ఇవ్వడంలో సఫలీకృతమైన అధ్యాపకునికి అరుదైన గౌరవం దక్కింది. ఉత్తమ డిఆర్పి అవార్డును అందుకున్న ఆ ఉపాధ్యాయుడే యం చలపతి. వివరాల్లోకి వెళితే రొద్దం మండలం గోనిమేకలపల్లిగ్రామానికి చెందిన ఎం చలపతి పరిగి మండలం శిగిపల్లిలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఇటీవలే నిర్వహించిన జ్ఞాన జ్యోతి కార్యక్రమాల్లో పాల్గొని అంగన్వాడీ టీచర్స్ ఇచ్చిన శిక్షణలో ఉత్తమ డిఆర్పి అవార్డును పరిగి ఎమ్ఈఓ 2 శేషాచలం చేతులు మీదుగా అందు కున్నట్లు ఉపాధ్యా యుడు యం చలపతి తెలిపా రు. పాఠశాల స్థాయిలో ఆకర్ష ణీయమైన మంచి టిఎ ల్ఎం ఉపయోగిస్తూ బోధన భ్యాసన కార్యక్ర మాలు చక్కగా నిర్వహి స్తూ రాష్ట్ర స్థాయిలో బెస్ట్ టీచింగ్, లెర్నింగ్ మెటీరి యల్ మేకర్ గా స్టేట్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి కల్పన, మరియు డియర్ అబ్దుల్ మాలిక్ చేతుల మీదుగా అవార్డు అందుకొన్నానన్నారు. అంతేకాకుండా ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ గేమ్స్ కు జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి చదరంగం, టేబుల్ టెన్నిస్ గేమ్స్ కు ఎంపికై ప్రతిభ కనబరిచారని ఆయన తెలిపారు.




## ఆంజనేయస్వామి ఆలయానికి ధర్మకర్త ఎంపిక

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని గొట్లూరు ఆంజనేయస్వామి ఆలయమునకు ఆలయ ధర్మకర్తగా ఆలయ ధర్మకర్తగా కే వీర నారప్పను ఎన్డీఏ కూటమి నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఏకగ్రీవ ఎంపిక పాత ఆలయ కమిటీతో సమావేశమై, గ్రామస్తుల ఆమోదం మేరకు నూతన ఆలయ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం వీర నారప్ప బాధ్యతలను స్వీకరించారు. తదుపరి వారు మాట్లాడుతూ వచ్చే శ్రీరామనవమి వేడుకలను, ఉడ్లమాను పరిషను గ్రామస్తుల సహకారంతో ఎటు వంటి ఇబ్బందులు లేకు ండా నిర్వహించడం జరుగుతుందని తెలి పారు. అనంతరం ఆల య ధర్మకర్తలు టిడి పి సీనియర్ నాయకులు గొట్లూరు శ్రీనివాసులు, నాయకులు అమరేంద్ర, బిజెపి మండల కన్వీనర్ గాట్లూరు చంద్ర, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.



## గాలివాన బీభత్సం.. నేలకొరిగిన అరటి చెట్లు



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గురువా రం కురిసిన గాలి వాన కార ణంగా పోట్లమర్రి గ్రామానికి చెందిన రైతు చంద్రశేఖర్ పొలంలో అరటి పంట నేలకొరిగింది. వివరాల్లోకి వెళితే చంద్రశేఖర్ అనే రైతు తనకున్న రెండు ఎకరాల పొలంలో అరటి సాగు చేశాడు. గాలివాన బీభత్సం కారణంగా దాదాపుగా 400 చెట్లు పైన విరిగిపడి తీవ్రంగా నష్టం వాటిలినట్లు తెలిపారు. దాదాపు ఎకరానికి రెండు నుంచి మూడు లక్షల వరకు పెట్టుబడి వచ్చిందని పంట చేతికి వస్తుందన్న తరుణంలో గురువారం సాయంత్రం కురిసిన గాలివానకు దాదాపుగా 400 పైగా అరటి చెట్లు దెబ్బతిన్నాయన్నారు. అకాల వర్షాల వల్ల నోటి కందిన పంట నేలపాలు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం పంట నష్టపోయిన రైతును ఆదుకోవాలని అన్నారు రైతు చంద్రశేఖర్ అన్నారు .

## కుటుంబ తగాదాలే హత్యకు కారణం

**-నిందితుడు మృతుడి బంధువే**

**-వివరాలు విల్లడించిన సిఐ రాఘవన్**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్** : మండల కేంద్రంలోని సాయినగర్ లో మంగళవారం జరిగిన నారాయణ హత్యకు గురి అయ్యాడు. ఈ కేసుకు సంబందించి శు క్రవారం పోలీస్ స్టేషన్ లో సీఐ రాఘవన్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు చిన్న మనస్పర్థల వల్లే మృతుడు నారాయణ, నిందితుడు అతని బామర్ది మారెప్ప మధ్య గొడవ జరిగిందని, మారెప్ప నారాయణ ఛాతీ మీద పిడి గుద్దులు గుద్దడంతో నారాయణ అక్కడికక్కడే మృతి చెందాడని, ఆ రోజు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతు, నిందితుడు కోసం గాలింపు చేపట్టామని, గురువారం మారెప్ప నల్లగొండ్రాయనిపల్లి సమీపంలో ఉన్నాడని సమాచారం రావడంతో అతన్ని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచామని కోర్టు మారెప్పను రిమాండ్ కు పంపిందన్నారు.

## వారంలోపు హైవే పనులు ప్రారంభం

**-ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించిన మంత్రి ఎస్ సవిత**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని కూరగాయల మార్కెట్ బైపాస్ రోడ్డు పనులు అర్ధాంతరంగా ఆగిపో యాయి. అయితే మంత్రి సవితమ్మ దృష్టికి స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజ నాగే నాయక్, మండల కన్వీనర్ సోమశేఖర్, తదితరులు తీసుకెళ్ళారు. దీంతో వెంటనే ఆర్ అండ్ బి ఎస్ ఈ నాగరాజు తో మంత్రి ఫైనల్ చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రోడ్డు విస్తరణ పనుల కు సంబంధించి పెనుగొండ పట్టణంలోని మంత్రి కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రోడ్డు విస్తరణ పై నిర్ణయం తీసుకోవడం జరిగిందని వచ్చే వారం లోపు పనులు మంత్రి చేతుల మీదుగా ప్రారంభం చేయబోతున్నట్లు సర్పంచ్ సరోజ నాగే నాయక్ తెలిపారు. ప్రధానంగా బైపాస్ రోడ్డు లోని డివైడర్లకు ఒకవైపున ఏడున్నర మీటరు చొప్పున రోడ్డు వెడల్పుతో పాటు డ్రైనేజీ ఏర్పాటు చేయబోతున్నట్లు మీడియాకు తెలిపారు.

## ఆటో డ్రైవర్‌కు సన్మానం

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కునుతురు గ్రామానికి చెందిన బాబావలి తన ఆటోలో ఒక ప్రయాణికుడివి మొబైల్ పడిపోయి ఉండగా సదరు మొబైల్ ను రూరల్ పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. తదుపరి రూరల్ ఎస్సై శ్రీనివాసులు మొబైల్ ని స్వాధీనం చేసుకొని, విచారణ జరిపించగా ఆ మొబైల్ ఎండోమెంట్ ఆఫీసర్ సెల్ఫోన్ గా గుర్తించడం జరిగింది. తదుపరి ఆ ఫోనును ఎండోమెంట్ ఆఫీసర్కు అప్పగిస్తూ, తన నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ బాబావలిని రూరల్ ఎస్సై ఘనంగా సన్మానించారు.



# ఈఎండిపిలో ధనాపురం విద్యార్థుల ప్రతిభ



పరిగి మేజర్ న్యూస్: కొత్తచెరువు శాంతినికేతన్ పాఠశాలలో గురువారం జరిగిన ఇంటర్ మైండ్ సెట్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో ధనాపురం విద్యార్థులు గ్రీష్మ పావని బేబీ చక్కటి ప్రతిభనూ కనబరిచారు విద్యార్థులు ప్రదర్శించిన చెత్త నుండి సంపద అను అంశము తృతీయ బహుమతిని సాధించింది వేస్ట్ గా పడేస్తున్న అరటి తొక్క నుండి కుకీస్ కొబ్బరి పీచు ఆవుపేడ చింత గింజలతో బయోమల్చ్ గా ఏ విధంగా తయారు చేయవచ్చు అనే అంశాలను చక్కగా వివరించారు ఇవి పర్యావరణానికి ఎంతో అనుకూలమని తెలియజేశారు డైట్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా జ్ఞాపిక ప్రశంస పత్రాలను అందుకున్నారు వీరికి గైడ్ టీచరుగా బయాలజీ ఉపాధ్యాయిని ఎన్ సుకన్య వ్యవహరించారు . విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించి సమస్యకు పరిష్కారం మార్గాన్ని కనుకోవాలని తెలియజేశారు వీరి పాఠశాల ప్రధానోపాధ్యాయిని జ్యోతిర్మయి ఉపాధ్యాయుల బృందం అభినందించారు

# తెదేపాలోకి చేరిన వైసీపీ మాజీ డీలర్



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని సి కొడిగేపల్లి గ్రామానికి చెందిన మాజీ డీలర్ వెంకట రంగారెడ్డి వైసీపీని వీడి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెదేపా పార్టీలోకి చేరారు. స్థానిక పట్టణంలోని శుక్రవారం బాలాజీ నగర్ లో ఉన్న తెదేపా కార్యాలయంలో గుండుమల తిప్పేస్వామి ఆయనకు పసుపు కాండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, జడ్పిటిసి సభ్యులు,అన్ని అనుబంధ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కెఎస్ఆర్టిసి బస్సు బోల్తా.. ప్రయాణికులకు గాయాలు



మండల పరిధిలోని శివరాం గ్రామం వద్ద కర్నాటక రాష్ట్రం పావగడ తాలూకా సాసలకుంట నుండి బెంగళూరు కు వెళుతున్న కేఎస్ఆర్టిసి బస్సు శుక్రవారం తెల్లవారుజామున అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్థానిక ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు అమరాపురం ఎస్సై ఇషాక్ భాష, ఏఎస్ఐ రామాంజనేయులు తమ సిబ్బందితో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిమితికి మించి ప్రయాణికులు బస్సులో ప్రయాణించడం ద్వారా ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చునని పోలీసులు ప్రాథమికంగా అంచనా వేశారు.

# విద్యుత్ తీగలకు మరమ్మతులు చేయండి



మడకశిర మేజర్ న్యూస్ : మండల పరిధిలోని క్యాంపురం గ్రామం సమీపంలో గాలివానకు 11 కెవి విద్యుత్ తీగలు తెగి పొలంలో పడి ఉన్నాయని స్థానిక గ్రామ ప్రజలు తెలిపారు. విద్యుత్ తీగలు తెగిపోయి ఉండడంతో ఆ దరిదాపులకు వెళ్లడానికి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.. విద్యుత్ తీగలను మరమ్మత్తులు చేసి ప్రజల ప్ర ాణాలను కాపాడాలని స్థానిక ప్రజలు విద్యుత్ అధికారులను విన్నవించారు.

# విద్యార్థులకు మజ్జిగ పంపిణీ



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండలం జమ్మిమానిపల్లి గ్రామం లో ఎంపీపీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎండలు మండిపోతూ ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉండడంతో చిన్నారుల కు తమ వంతు సహాయాన్ని అందించాలని పాఠశాల విద్యార్థులకు విద్యా కమిటీ చైర్మన్ నారాయణ, ,టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మురళి బాబు,చల్లటి మజ్జిగను పుచ్చకాయలను అందించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు విద్యా కమిటీ చైర్మన్ కుటుంబ సభ్యులకు పాల్గొన్నారు.

# నేడు వైసిపి కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే సమావేశం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని షాదీ మహల్ నందు శనివారం ఉదయం 11 గంటలకు ఓ డి సి మండల వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులతో మాజీ ఎమ్మెల్యే గుద్దగుంట శ్రీధర్ రెడ్డి సమావేశం కానున్నట్లు మండల కన్వీనర్ మద్దె రాజు నాయుడు తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న వైసీపీ శ్రేణులు కుటుంబ సభ్యులు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# వక్ఫ్‌బిల్లు విషయంలో ముఖ్యమంత్రి మూల్యం చెల్లించుకోక తప్పదు

## – కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కెఎస్ షానవాజ్



**కదిరి, మేజర్ న్యూస్:** ముస్లింలకు వ్యతిరేకంగా వక్ఫ్ బోర్డు అసెస్మెంట్ బిల్లును సంఖ్యా బలం ఉందని కేంద్రంలోని బిజెపి, మిత్రపక్ష పార్టీ అయినా టిడిపి మద్దతు పలకడం కాంగ్రెస్ తో పార్టీ సహా ఇండియా కూటమి బిల్లును వ్యతిరేకించిన లెక్కచేయకుండా ఆ ఆమోదించడం చాలా దురదృష్టకరమైన సంఘటనని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కేఎస్ షాన్వాజ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిల్లుకు మద్దతు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు రానున్న రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. 11 సంవత్సరాల అభివృద్ధి చేయడం చేతకాక ముస్లిం సమాజాన్ని ఇబ్బంది పెట్టడమే బిజెపి అజెండాగా పెట్టుకుందని ఆరోపించారు. బిజెపికి మద్దతుగా ముస్లింలకు వ్యతిరేకంగా సి ఏ ఏ ఎన్ ఆర్ సి ఎన్ పి ఆర్ త్రిబుల్ ఇలాంటి బిల్లులకు జగన్మోహన్ రెడ్డి మద్దతిచ్చి కేవలం 11 సీట్లకే పరిమితమయ్యారని, ఉన్న రోజుల్లో చంద్రబాబుకు సైతం ఇలాంటి చెదు అనుభవమే ఎదుర వుతుందని పేర్కొన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు అల్లా బకాస్, టిఎస్ హైదరవలి, మైనార్టీ అధ్యక్షుడు జబీబుల్లా, షబీర్ పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



మడకశిర మేజర్ న్యూస్ :నేడు ఉదయం 7 గంటల నుండి సాయంకాలం 5 గంటల వరకు మండల పరిధిలోని మడకశిర పట్టణం , నీలకంఠాపురం,ఆర్ అనంతపురం, కళ్ళు మరి, వైబిహళ్లి, కదిరేపల్లి గ్రామాల విద్యుత్ ఉప కేంద్రాల కు చెందిన గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రఘు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు., 220కెవి పంపనూరు తండా అదేవిధంగా 400కేవి హిందూపూర్ టీఎండీసీ కొత్త లైను ఏర్పాటుకు 132కేవీ మడకశిర లైను లైనక్లియర్ కోసం ఎల్ సి తీసుకోవడం ద్వారా పైన తెలిపిన గ్రామాల కూ చెందిన రైతులకు వ్యవసాయనికి త్రీ పేజ్ కరెంటు ఇవ్వుటకు వీలుకాదని, ఈ విషయాన్ని వినియోగ దారులు, రైతులు గమనించి సహకరించాలని ఆయన తెలిపారు.

# తలుపులలో శునకాల బెడద..

## – బెంబేలెత్తుతున్న ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు



తలుపుల, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గుంపులు గుంపులు తిరుగుతూ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణ నందు చక్కర్లు కొడుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. కుక్కకాటుకు గురి కాకమునుపే సంబంధించిన అధికారులు స్పందించి కుక్కలు అడవి ప్రాంతానికి తరలించి వలసిందిగా ద్విచక్ర వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

# ప్రత్యామ్నాయ పంటల దిగుబడి పరిశీలన



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :గత ఖరీఫ్ సీజన్లో అనివార్య కారణాల వలన పంట సాగు చేయని, వర్షాభావ పరిస్థి తి కారణంగా పంట సాగు చేసి దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం సబ్సిడీ ధరలపై అందజేసిన ఉలవలు, పెసర పంట దిగుబడిని పరిశీలించినట్లు అనంతపురం భూసార పరీక్షా కేంద్రం ఏ డి ఏ పుష్పలత తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని జొన్నల కొత్తపల్లి, సంకేపల్లి, ముదిగుబ్బ గ్రామాల పరిధిలో గత ఖరీఫ్ సీజన్లో ప్రత్యామ్నాయ పంటలు సాగు కోసం రైతుల కు సుమారు 860 క్వింటాళ్ల ఉలవలు, 71 క్వింటాళ్ల పెసర విత్తనాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముది గుబ్బ, జొన్నల కొత్తపల్లి, సంకేపల్లి గ్రామాలలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పూసార పరీక్షల అవశ్యకతను, రైతులకు వివరించడం జరిగిందన్నారు. భూసార పరీక్షా ఫలితాల కార్డు ప్రాముఖ్యతను తెలియ జేయడం జరిగిందన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగు చేసిన రైతులు నుండి పలు విషయాలు సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీనరసింహ, వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జయప్రదం చేయండి..

## ఎస్ఎల్ ఈరలక్కప్ప



మడకశిర మేజర్ న్యూస్:1908 ఏప్రిల్ 5న జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటుంది. ఈ సందర్భంగా.. సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలోని వైయస్సార్ కూడలి నందు శనివారం ఉదయం 10 గంటలకు వైయస్సార్సీపి ఆధ్వర్యంలో నిర్వహించే జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు మడకశిర నియోజకవర్గంలోని వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు జడ్పిటిసి ఎంపిటీసీ,ఎంపీపీలు, మున్సిపల్,కౌన్సిలర్లు వార్డు సభ్యులు,కమిటీ సభ్యులు కన్వీనర్లు,అత్యధిక సంఖ్యలో తరలివచ్చి జయంతి వేడుకలలో పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎస్,ఎల్,ఈరలకప్ప,కోరారు.

# ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ఉపాధ్యాయులు విరాళం



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి పంచాయతీ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న లేపాక్షి దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి శుక్రవారం మధ్యాహ్నం ప్రెస్ క్లబ్ కమిటి సభ్యులకు మండల ఉపాధ్యాయులు రూ. 69 వేలు విరాళం అందజేశారు. లేపాక్షి మండల ఉపాధ్యా యుల బృందం రూ రూ. 58వేలు, ఎంఈఓ -1 నాగరాజు రూ. 10, 116లు, ఎంఈఓ-2 కుళ్లాయప్ప అందజేశారు. విరాళ దాతల కు ప్రెస్ క్లబ్ కమిటి సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాంచ జన్య పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



హిందూపురం మేజర్ న్యూస్: – పట్టణంలో ని పాంచ్ జన్య బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు పి ఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ నేడు పాంచ జన్య పాఠశాలలో అత్యున్నత విద్యా ప్రమాణాలకు అనుగుణంగా విద్యార్థులకు సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు, తక్కువ ఫీజుల తో నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నామని, ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని ఉత్తమ పౌరులుగా క్రమశిక్షణతో ముందుకు తీసుకు వెళుతున్నామని తెలియజేశారు. పాఠశాలలో ప్రీ ప్రైమరీ పూర్తి చేసుకున్న చిన్నారులకు ప్రైమరీ విద్యకు నాంది పలుకుతున్న శుభ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను, మిఠాయిలను విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు అందజేశారు. అదేవిధంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ డి ఎస్. నంద కుమార్, ఏడి లు స్మిత, నందిత, హెచ్ఎం గాయత్రి , ఏవో భాస్కర్, సూపరిండెంట్ విజయేంద్ర, ఏహెచ్ఎం లు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మదర్ మిల్క్ బ్యాంక్ సక్సెస్ అయ్యేనా..?

## – జిల్లాను వేధిస్తున్న అనీమియా సమస్య – అధికారులు అవగాహన కల్పించేరా...

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో త్వరలో మదర్ మిల్క్ బ్యాంక్ ను ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. అయితే ఇది అంత సక్సెస్ అవ్వదని వైద్యులు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం జిల్లా లో ప్రధాన సమస్య అయిన అనీమియ ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలో కదిరి తాడిపత్రి గుంతకల్లు ఇతర ప్రాంతాలు తీవ్రమైన సమస్యతో సతమతమవుతున్నాయి. కనీస అవగాహన లేని ఉన్నతాధికారులు ఇటు ప్రభుత్వ పెద్దలను అటు ప్రజాప్రతినిధులను తప్పుదోవ పట్టించే దిశగా వారి వ్యవహారం ఉండడంతో జిల్లాలో ఈ మదర్ మిల్క్ బ్యాంక్ ఉత్తుత్తిగా మిగిలిపోతుందని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదేవిధంగా జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం అంతేకాకుండా సామాజికంగా ఆర్థికంగా వెనక బాటులో ఉన్న జిల్లాలో ఇలాంటి కార్యక్రమం కేవలం నామమాత్రంగానే మిగిలిపోతుందని వైద్యాధికారులు తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు.

జిల్లాలో ప్రధాన సమస్య ఉన్న అనీమియా గురించి కనీస అవగాహన లేని ఉన్నతాధికారులు కేవలం అధికారులను ప్రజాపతినిధులను తప్పుదోవ పట్టించే దిశగా ప్రస్తుతం దీనిని నామమాత్రపు వ్యవహారంగా




ఏర్పాటు చేసి చేతులు దులుపుకోవాలని చూస్తున్నారంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఈ వ్యవహారం అంత సక్సెస్ కాకుండా పోతుందని దీనికంటే జిల్లాలో అనేక ప్రధాన సమస్యలు ఉన్నాయి వాటిని తీర్చే దిశగా ఆర్థిక నిధులను వెచ్చించడం ద్వారా జిల్లా ప్రజలకు ఎంతో తోడ్పాటు లభిస్తుందని అంటు న్నారు. అంతేకాకుండా జిల్లా సామాజికంగా ఆర్థికంగా ఆలోచనలో కూడా తీవ్రమైన వెనుక బాటులో ఉంది. రాష్ట్రంలోని విజయవాడలో ఏడాదిన్నర క్రితం ఏర్పాటు చేసిన మదర్ మిల్క్ బ్యాంక్ కొనసాగుతోంది. అయితే మన జిల్లాలో అంత సామాజిక దృక్పథం సామాజిక అవగాహన సమాజం పట్ల తీవ్రమైన ఉన్నత



స్వభావం కలిగిన వారి సంఖ్య తక్కువగా ఉంటుందని దీంతో ఈ వ్యవహారం పూర్తిగా అట్టర్ ఫ్లాప్ గా మారుతుందని విమర్శిస్తున్నారు. దీనికి ప్రధానంగా మన జిల్లాలో ఇప్పటికీ కొన్ని సామాజిక దురాచారాలు జరుగుతున్న తీరును ఆధారంగా చేసుకుని మదర్ మిల్క్ బ్యాంక్ పట్ల ప్రజలలో ఏమాత్రం అవగాహన లేని వైనంతో ఈ కార్యక్రమం కేవలం ఉన్నతాధికారులను మభ్య పెట్టేందుకే తప్ప ఎలాంటి పురోగతి ఉండదని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న పరిస్థితుల్లో ఈ వ్యవహారం అంతా సక్సెస్ కాదనేది వైద్యాధికారుల ప్రధాన విమర్శ. దీనిని ఆధారంగా చేసుకుని అధికారులు ముందుకళ్తారా లేక వెనుకబాటు చేస్తారా అనేది వేచి చూద్దాం.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# టిడిపి ముస్లింల పరిరక్షణకు కట్టుబడి ఉంది..

## – ముస్లింలు రాజకీయ పార్టీల ట్రాప్‌లో పడొద్దు – హత్యలను రాజకీయం చేయడం జగన్‌కు తగదు

## – విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ పరిరక్షణకు, వారి ఆస్తుల పరిరక్షణకు కట్టుబడి ఉందని, ఇందులో ఎక్కడా లాలూచీ పడదని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడారు. అనునిత్యం రాజకీయ పార్టీలు వారి పబ్బం గడుపు కోవడానికి, వారి లబ్ది కోసం ప్రయత్నిస్తుంటాయని, వారి ట్రాప్‌లో పడొద్దని ముస్లింలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు అనేది గతంలో పార్లమెంటరీ జాయింట్ కమిటికి పంపడం జరిగిందని, ఆ తర్వాతనే లోక్‌సభ, రాజ్యసభలో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. దీనిపై తెలుగుదేశం పార్టీ చాలా స్పష్టంగా ఉందని,ముస్లిం మైనార్టీల మనోభావాలు దెబ్బతీసే విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ప్రత్యేకించి కదిరి నియోజకవర్గంలో ముస్లింల గౌరవానికి, వారి ఆచార్య సాంప్రదాయాలకు, వారి ఆస్తులకు భంగం వాటిల్లే పరిస్థితిని కూటిమి ప్రభు త్వం,ఎమ్మెల్యే ఎప్పుడూ చేయమన్నారు. గాండ్లపెంట ఎంపీపీ ఎన్నిక విషయంలో అంతర్లీనంగా ఎంపీటీసీ సోమశేఖర్‌ను నిర్ణయించుకొన్నారని, కానీ దీనిపై తాము అధికారాన్ని అడ్డుపెట్టుకొని, దౌర్జన్యం చేయలేదని, అలా చేయడం తమకు అలవాటు కాదన్నారు. గతంలో వైసీపీ వారు ఎన్నికలలో బెదిరింపులకు పాల్పడడం, నామినేషన్ పత్రాలు లాక్కోవడం జరిగిందన్నారు. కదిరి మున్సిపాల్టీలో ఒక ఓటుతో గెలిస్తే.. ఒక ఓటుతో ఓడిపోయామని రిగ్గింగ్‌కు పాల్పడ్డారన్నారు. జగన్మోహన్‌రెడ్డి రాప్తాడు నియోజకవర్గంలో హత్యకు గురైన వ్యక్తి పరామర్శిం చడానికి వస్తున్నారని, హత్య పేరుతో రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. హత్య రాజకీయా లను ఎవరూ ప్రోత్సహించరని, హత్య చేయడమే తప్పేనన్నారు. హత్యలను కులాలకు, పార్టీలకు ఆపాదించడం జగన్‌కు



చెల్లిందని విమర్శించారు. రాప్తాడుకు వచ్చే ముందు మీ చెల్లెలు సునీతమ్మకు సమాధానం చెప్పి రావాలని పేర్కొన్నారు. మీ చెల్లెలు సునీతమ్మ పోరాడుతోందని, నిజాయతీ పోరాటం చేస్తోందని, తండ్రి హత్యకు గురయ్యాడు. హత్య కారకులకు శిక్ష పడాలని నిరంతరం పోరాటం చేస్తున్న సునీతమ్మకు అభినందిస్తున్నామని, త్వరలోనే తామ కూడా లేఖ రాస్తామని, సునీతమ్మకు న్యాయం జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, సులేమాన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్పీ

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ఈనెల 6న (ఆదివారం) శ్రీరామనవమి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ వి.రత్న సూచించారు. నవమి వేడుకల సందర్భంగా ఆనవాయితీగా నిర్వహించే ఎద్ల బండ్ల పోటీల నిర్వాహకులు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ సూచించారు. శుక్రవారం గోరంట్ల మండలంలోని కరావుల పల్లి తండా సమీపంలోని రామాలయం వద్ద నిర్వహించే ఎద్లబండ్ల పోటీల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ వి.రత్న పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు, రెవిన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ వేడుకలకు మహారాష్ట్ర మంత్రి సంజయ్ రాథోడ్ హాజరవుతుండడంతో, పర్యటన సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ ఆదేశించారు. ఈ పండుగను జిల్లా ప్రజలందరూ ప్రశాంతంగా, భక్తి భావంతో జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు. ఎస్పీ వెంట డీఎస్పీలు వెంకటేశ్వర్లు ,శ్రీనివాసులు, గోరంట్ల తాసిల్దార్,ఎస్ బి సి ఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, గోరంట్ల సిఐ శేఖర్ లు కమిటీ సభ్యులు జెడ్పీటీసీ జయరామ్నాయక్ జీ వీ రమణారెడ్డి ,పెడపల్లి తిరుపాల్ నాయక్ , రాజేష్, భాస్కర్ రెడ్డి,రామస్వామి నాయక్, ఉన్నారు.



# నియోజకవర్గంలో10వేల రూఫ్ టాప్ యూనిట్లు ఏర్పాటు చేయాలి..

## – తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి – జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి.మేజర్ న్యూస్ :** పియం సూర్య ఘర్ పథకం ద్వారా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ యూనిట్లు ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నియోజకవర్గాల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. పియం సూర్య ఘర్ పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. ఎస్సి,ఎస్టి లబ్దిదారులకు కేంద్ర ప్రభుత్వం 60వేల రూ.లు, రాష్ట్ర ప్రభుత్వం 55 వేల రూ.లను సబ్సిడీగా అందించి వంద శాతం ఉచితంగా అందిస్తుందని తెలిపారు. బిసి వర్గాలకు అయితే 2 కిలో వాట్ కు కేంద్రం 60 వేల రూ.లు, రాష్ట్ర ప్రభుత్వం 20 వేలు అందించనుండగా మరో 35 వేల రూ.లను లబ్దిదారులు బ్యాంకు ద్వారా రుణం పొంది 5 ఏళ్ళ కాల పరిమితితో తిరిగి చెల్లించవచ్చునన్నారు. తాగునీటి పైపులైన్లు ఎక్కడ లీకేజీ కాకుండా ముందస్తుగా మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.పారిశుధ్యం, నీటి కాలుష్యం , పైపు లైన్లను తనిఖీ



చేయాలని జిల్లా పంచాయతీరాజ్ అధికారిని ఆదేశించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో మినీ గోకులంలు,ఫారం పాండ్స్, పశువులకు నీటి తొట్టెల నిర్మాణం పనులు చేపట్టాలని, రోడ్డు కనెక్టివిటీ ఉండే ప్రాంతాలను గుర్తించి పనులు మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పాల్గొన్నారు.

సూర్య

శనివారం || 05 ఏప్రిల్ 2025 ||

రాప్తాడు, ధర్మవరం, పెనుకొండ

PUTTAPARTHI www.suryaa.com

శ్రీ సత్యసాయి

# యాదవుల అభివృద్ధి కోసం ముందుకు సాగుదాం

**-మండల యాదవ సంఘం నాయకులు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ఉన్న యాదవ కులస్తులందరూ ఐకమత్యంతో రాజకీయంగా ఆర్థికంగా విద్యాపరంగా అభివృద్ధి కోసం ముందుకు సాగుదాం అని నూత నంగా ఎన్నికైన మండలం యాదవ సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం పాత ఊరులో వెలసిన స్థానిక కాలమ్మ గుడి ప్రాంగణంలో వేణు మాధవ యాదవ వెల్ఫేర్ సొసైటీ సంగం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఏజీ లక్ష్మీనరసింహులు యాదవ్, కొత్తపల్లి వెంకటరమణ యాదవ్, గౌరవ సలహాదారులు జిపి నరసింహులు యాదవ్, నల్లగొండ రాను పల్లి విజయ భాస్కర్ యాదవ్, అధ్యక్షులుగా జి మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా అమర్నాథ్ యాదవ్, చల్లపల్లి మధు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా గోపాల్ యాదవ్, కోశాధికారిగా ఏజీ నర్సింహమూర్తి యాదవ్, సహాయ కార్యదర్శి లుగా కొత్తపల్లి ఆంజనేయులు యాదవ్, నాగరాజు యాదవ్, ప్రచార కార్యదర్శిగా డీలర్ రమేష్ యాదవ్, కార్యవర్గ సభ్యులుగా నల్లగొండ రాని పల్లి రామకృష్ణ యాదవ్, చెన్నాపురం రామ్మోహన్ యాదవ్ , వెంకటేష్ యాదవ్ ,డిఎల్ రోడ్ శ్రీనివాసులు యాదవ్, డిఎల్ రోడ్ డిసిఆంజనేయులు యాదవ్ , నక్కల గుట్ట ముత్యాల యాదవ్, తదితరులను ఎన్నుకున్నారు. అదేవిధంగా యువజన నూతన కమిటీ కూడా ఎన్నిక చేసుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా నల్లగొండ రానపల్లి హరి కృష్ణ యాదవ్, సప్తగిరి కాలనీ రమేష్ యాదవ్, గౌరవ సలహాదారులుగా గీతా నగర్ శివానంద యాదవ్, మధురానగర్ శ్రీనివాసులు యాదవ్, యువజన అధ్యక్షులుగా మైలారి యాదవ్, ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి మధు యాదవ్, సప్తగిరి కాలనీ సురేంద్ర యాదవ్, ప్రధాన కార్యదర్శి నక్కలగుట్ట ఓబులేష్ యాదవ్, సహాయ కార్యదర్శిలుగా కొత్తపల్లి మురళి యాదవ్, ద్వారకమై నగర్ బద్రీనాథ్ యాదవ్, కోశాధికారిగా నల్లగొండ రాని పల్లి రాము యాదవ్, సహాయ కోశాధికారిగా గోపాల్ యాదవ్, ప్రచార కార్యదర్శిగా శివానగర్ ఉపేంద్ర యాదవ్, కార్యవర్గ సభ్యులుగా పాత ఊరు నరేష్ కుమార్ యాదవ్, డిఎల్ రోడ్ గోపాల్ యాదవ్, మధుర నగర్ గణేష్ యాదవ్ తదితరులు ఎన్నిక చేసుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, జిల్లా యాదవ సంఘం నాయకులు వరప్రసాద్ ముఖ్యంగా హాజరయ్యారు. మండల వ్యాప్తంగా ఉన్న యాదవులను ఐకమత్యం చేసుకొని యాదవ్ కుల అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మహేష్ యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్ యాదవ్, సంజీవ రాయుడు యాదవ్, మధు యాదవ్, సాంబశివ యాదవ్, కే శివ యాదవ్, రామాంజనేయులు, బి ఎన్ ఆదినారాయణ యాదవ్, మైలార్ యాదవ్, ఈశ్వర్ యాదవ్, మల్లేష్ యాదవ్, చిరు యాదవ్, భాస్కర్ యాదవ్, కృష్ణ యాదవ్, ఈశ్వరప్ప యాదవ్, నంద కృష్ణ యాదవ్ రామంజి యాదవ్ టీజీ వెంకటేష్ యాదవ్ శ్రీనివాసులు యాదవ్, హెచ్ రామకృష్ణ యాదవ్, బి నాగరాజ్ యాదవ్, తదితరులు వందలాదిమంది పాల్గొన్నారు.

# పరిటాల కుటుంబాన్ని విమర్శిస్తే సహించం..

**-ఎస్సీ సెల్ పోతన్న,ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ్ నాయక్**



**రామగిరి మేజర్ న్యూస్:** అభివృద్ధికి మారుపేరు నిత్యం బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేసే కుటుంబము పరిటాల కుటుంబము అని అలాంటి కుటుంబంపై లేనిపోని విమర్శలు చేస్తే సహించబోమని రాప్తాడు ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి డి పోతన్న మరియు ఎస్టీ సెల్ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీరామ్ నాయక్, సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దుబ్బార్లపల్లి సుబ్బరాయుడు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ నాయకులు రాష్ట్రం అభివృద్ధి చెందడం ఇష్టం లేకనే ప్రభుత్వంపై, పరిటాల కుటుంబం పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారు వాపోయారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామాల అభివృద్ధి చెందిన దాఖలాలు ఎక్కడా లేవని గత వైసిపి పాలనలో ప్రజలకు రైతన్నకి ఏం చేశారని ..!వారు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ మరియు ఎస్సీ ప్రజలకు అనేక పథకాలు తీసుకొచ్చారని అలాగే సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేశారని, ప్రతి గ్రామంలోని సిసి రోడ్లు వేశారని ఇలా అనేక రకాల సంక్షేమ పథకాలను తీసుకొస్తుంటే అసత్య ఆరోపణలు చేయడం భావ్యం కాదని వారు తెలిపారు. ఇటీవల జరిగిన సంఘటనకు రాజకీయాలకు ఎటువంటి సంబంధం లేదని ఇది మీరు గ్రహించుకుంటే మంచిదని వారు హితవు పలికారు. ఇకనైనా పరిటాల కుటుంబం పై బురద చల్లే ప్రయత్నాన్ని విరమించుకోవాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్రాంతి ,విజయ్ కుమార్ నాయక్ ,మారెన్, ఆవుల ముత్యాలు ఎస్సీ మరియు ఎస్టీ సెల్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ లక్ష్యం



**- అధ్యక్షుడు జయసింహ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేదలకు కంటి వెలుగులు ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క ప్రధాన లక్ష్యము అని అధ్యక్షుడు జయసింహ, కార్యదర్శి నాగభూషణం, కోశాధికారి సుదర్శన్ గుప్తా, క్యాంపు చైర్మన్ పుట్లూరు రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాంస్కృతిక మండలిలో ఈ నెల 13వ తేదీన నిర్వహించబడే ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం యొక్క కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు దాసరి నారాయణప్ప, జ్ఞాపకార్థం సతీమణి దాసరి బసమ్మ, కోడలు దాసరి లక్ష్మీదేవి, కుమారుడు దాసరి రామచంద్ర దాతృత్వంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరము రోటరీ క్లబ్, శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ - శ్రీ సత్యసాయి జిల్లా వారి సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉదయం 7:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడునని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలతో పాటు ఆపరేషన్ కు ఎంపికైన వారికి ఉచిత ఆపరేషన్లు, ఉచిత రవాణా, ఉచిత వశతి, ఉచిత భోజనం, ఉచితంగా అద్దాలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. శిబిరానికి వచ్చువారు రేషన్ కార్డు లేదా ఓటర్ గుర్తింపు కార్డులలో ఏదైనా రెండు జిరాక్స్ కాపీలు మూడు ఫోటోలు తప్పకుండా తీసుకొని రావాలని తెలిపారు. బిపి, షుగర్ ఉన్నవారు పరీక్షలు నిర్వహించుకొని తగ్గించుకొని రావాలని తెలిపారు. కంటి నిపుణుల సలహాలతో కళ్ళులలో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో గల కంటి సమస్య ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర రెడ్డి, సత్రశాల ప్రసన్నకుమార్, కొండయ్య, దాత దాసరి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శికి సన్మానం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కోర్టులో గల న్యాయవాదులకు బార్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో ప్రస్తుత లాయర్ డిఎల్ఎన్ మూర్తి ప్రధాన కార్య దర్శిగా ఎంపిక కావడం పట్ల సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా, శ్రీధర్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులుగా పనిచేస్తూ ఎన్నో విజయాలను చేకూర్చడం జరిగిందన్నారు. తదుపరి లా పూర్తి చేసుకొని కోర్టులో కూడా మంచి గుర్తింపు పొందడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. డి ఎల్ ఎన్ మూర్తి మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలపై నిరంతరం పోరాటం జరిపి పరిష్కార దిశగా తాను కృషి చేస్తానని, పేద ప్రజలకు అండగా ఉండాలని తెలిపారు.

# గోల్డ్ మెడలిస్ట్ షంషీర్‌కు ప్రోత్సాహక బహుమతి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** జమియత్ ఉలమా ఏ హింద్ కమిటీ గోరంట్ల సంస్థ ఆధ్వర్యంలో జమియత్ గోరంట్ల మండల అధ్యక్షులు మౌలానా షఫీవుల్లా సాబ్ చేతుల మీదుగా గోరంట్ల పట్టణానికి చెందిన షేక్ షంషీర్ అనే విద్యార్థి సినీ నటులు డాక్టర్ మోహన్ బాబు డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మూడు సంవత్సరాల డిప్లొమా సివిల్ ఇంజనీరింగ్ భాగంలో ప్రతిభ కనపరచి, గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా శుక్రవారం విద్యార్థికి అభినందనలు తెలియజేస్తూ శాలువా తో సత్కరించారు,అలాగే విద్యా ప్రోత్సాహకంగా రూ.10,000ల నగదు జమియత్ ఉలమా గోరంట్ల సంస్థ ద్వారా అందించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ చదువు అనేది మన జీవితాల్లో వెలుగు నింపేది కాబట్టి ప్రతి ఒక్కరూ శ్రద్ధతో చదివి ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరారు. అదేవిధంగా ఎన్నో సేవా కార్యక్రమాలు, పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం ఈ సంస్థ ద్వారా నిర్వహించడం చాలా ఆనందకరంగా ఉందన్నారు. ఎటువంటి మంచి పనులకైనా తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి గోరంట్ల జమియత్ ఉలమా సంస్థ ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మౌలానా షఫీవుల్లా, సభ్యులు మౌలానా అబ్దుల్లా, హాఫీస్ జావీద్, ఎజాజ్, అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరి శ్రీనివాసులుపై దాడి హేయమైన చర్య

**- జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్య**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సీనియర్ పాత్రికేయుడు వార్త పేపర్ విలేఖరి, మనం టౌన్ పేపర్ విలేకరి బి శ్రీనివాసులు పై సోమందేపల్లికి చెందిన చేనేత నేసే కులస్తులు పలువురు దాడికి పాల్పడడం ఏమైనా చర్య అని ఏ పిడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు గోరంట్ల బీరే ఈశ్వరయ్య మేజర్ న్యూస్ ద్వారా ఖండించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం మధ్యాహ్నం ఉగాది పండుగ పర్వదిన సందర్భంగా జరిగిన ఒక సంఘటనపై ఎస్ ఐ రమేష్ బాబు ఇరు వర్గాలను పిలిచి విచారించడం జరిగింది. ఈ నేపథ్యంలో వార్త కవరేజ్ కోసం పోలీస్ స్టేషన్కు వెళ్లి స్థానిక పోలీసులతో సంఘటన జరిగిన పూర్వపరాలను అడిగి తెలుసుకుంటుండగా, కొంతమంది చేనేత కులస్తులు పోలీస్ స్టేషన్ ఆవరణలోనే పోలీసులు చూస్తుండగా ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కవరేజ్ చేస్తున్న మరో విలేఖరి బెస్త శ్రీనివాసులు సెల్ ఫోన్ లాకొని పగలగొట్టడం ఎక్కడి సంస్కృతి. ఈ విషయంపై పాత్రికేయులు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రమేష్ బాబుకు ఫిర్యాదు చేయడం జరిగింది. వెంటనే దౌర్జన్యంపురుల పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జర్నలిస్టు యూనియన్లు ఆందోళనలకు చేస్తామని హెచ్చరించారు.

# సాయిబాబా ఆలయంలో అన్నదానమునకు విరాళం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పుట్టపర్తి రోడ్డు సాయి నగర్ లో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయములో ప్రతిరోజు నిత్య పూజలు, నిత్య అన్నదానం ను ఆలయంలో శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి కమిటీ వారు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సేవా సమితి వారు నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలకు తనవంతుగా రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎలుగోటి సత్య నారాయణప్ప 3లక్షల రూపాయలను నిత్య అన్నదానం చేయుట కొరకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా దాత సత్య నారాయణప్ప మాట్లాడుతూ భక్తి మార్గంలోనే సుఖవంతమైన సంతోషము, మనశ్శాంతి ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా సేవా సమితి వారు నిత్యం వందలాది మందికి అన్నదాన కార్యక్రమం చేయడం అది దైవ సేవతో సమానమని వారు తెలిపారు. తదుపరి దాత పేరిటన ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత వారిని సేవాసమితి కమిటీ వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వీరనారాయణ, కార్యదర్శి రామలింగయ్య, ఉపాధ్యక్షులు టిసి. నారాయణరెడ్డి, కోశాధికారి సూర్యనారాయణ, డైరెక్టర్ సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్ల మోత...

విద్యా సంవత్సరం ముగియకముందే ప్రవేశాలు ప్రారంభం

అడ్మిషన్లు చేసి తీరాల్సిందే అంటూ టీచర్లకు టార్గెట్...

ఆ ఆరు విద్యాసంస్థలు మరింత బరితెగింపు...

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాలు...

# ఆలసించిన ఆశాభంగం..




ఆలసించిన ఆశాభంగం.. రండి బాబు రండి... ఇప్పుడే చేరితే మీకు ఫీజులో రాయితీ అంటూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులకు ఎర వేస్తున్నాయి. ఇప్పటికే పలు పాఠశాలలు అడ్మిషన్ల మోత మోగిస్తున్నాయి. సహజంగా నూతన విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు ప్రవేశాలు మొదలు పెట్టాల్సి ఉంటుంది. అయితే... ఈ విద్యా సంవత్సరం ఇంకా ముగియకముందే ఇప్పటికే 70 శాతం వరకు అడ్మిషన్ల ప్రక్రియని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పూర్తి చేశాయి. అడ్మిషన్లు చేసి తీరాల్సిందే అంటూ ఆయా విద్యాసంస్థల టీచర్లకు టార్గెట్ ఇస్తున్నారు. ఇక ప్రధానంగా నారాయణ, ట్రిల్లిస్, కేశవరెడ్డి, ఎస్సార్, భాష్యం, ప్రతిభ పాఠశాలలు మరింత బరితెగిస్తూ అడ్మిషన్ల మోత మోగిస్తున్నాయి. అయితే ముందస్తు అడ్మిషన్లను అరికట్టాల్సిన విద్యాశాఖ అధికారులు చేష్టలుడికి చూస్తుండడంతో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలకి అడ్డు లేకుండా పోతోంది. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ముందస్తు అడ్మిషన్లు అరికట్టాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

### ఐక్య ఉద్యమాలు చేపడుతాం..

జనసేన భగత్ సింగ్ విద్యార్థి విభాగం సిద్దు..



ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాల తీరుకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని సిద్దూ స్పష్టం చేశారు. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగానే విద్య హక్కు చట్టం నీరుగారి పోతోందని ఆరోపించారు. మామూళ్ల మత్తు వీడకపోతే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



### ముందస్తు అక్రమ అడ్మిషన్లు అరికట్టాలి..

బిసి సురేష్ యాదవ్..

విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



ముందస్తు అక్రమ అడ్మిషన్లు అరికట్టాలి. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో అక్రమ అడ్మిషన్లు చేస్తున్నా.. విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. విద్యాశాఖ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతుండడంతో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు చెలరేగిపోతున్నాయి. విద్యార్థి సంఘాలు అన్నిటిని కలుపు కొని ఆందోళనలు తీవ్రతరం చేస్తామ ని సురేష్ యాదవ్ హెచ్చరించారు.

### నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు... చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు..

కుల్లాయి స్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి .



అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యా దోపిడీకి తెర లేపాయి. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని కుళ్లాయి స్వామి హెచ్చరించారు.



## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు.

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం కోర్టు రోడ్డు లోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల స్నాతకోత్సవ వేడుకలను ఏజీఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. డిగ్రీ కానీ పీజీ తర్వాత గాని మామూలుగా యూనివర్సిటీలలో స్నాతకోత్సవ వేడుకలు నిర్వహిస్తారు కానీ చైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ -2, ఐదవ తరగతి పూర్తి అయిన విద్యార్థులకు ఆ ఏడాది చివరిలో ఈ వేడుకలను పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహిస్తారు. ఎందుకంటే పిల్లలకు ఇలాంటి స్నాతకోత్సవ పట్టాలు అందజేయడం వలన వాళ్లలో మేధాశక్తి మరింతగా పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన తల్లిదండ్రులు వారి పిల్లలను ఆ విధంగా చూసుకుని ఎంతో మురిసిపోయారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు వచ్చిన అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ తబస్సుమ్, కోఆర్డినేటర్ ఇర్షాద్, ఏవో గోపాల్, డిన్లు అప్పల నాయుడు, సిరాజుద్దీన్ ప్రైమరీ ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ భారతి పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలను జయప్రదం చేయండి.

- జిల్లా వైఎస్ఆర్సిపిఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మానిపల్లి నరసింహమూర్తి.



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద శనివారం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప ఆధ్వర్యంలో నిర్వహించే బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనిపల్లి నరసింహమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి జడ్పిటిసిలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు,ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, వివిధ జిల్లా రాష్ట్ర మండల కమిటీ సభ్యులు, కన్వీనర్లు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి జగ్జీవన్ రావు జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## బీసీ కార్పొరేషన్ యూనిట్లను సకాలంలో గ్రౌండింగ్ చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** బీసీ/ ఈడబ్ల్యూఎస్/ కాపు కార్పొరేషన్లకు సంబంధించిన యూనిట్లను సకాలంలో గ్రౌండింగ్ చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు కార్పొరేషన్లకు సంబంధించిన యూనిట్ల గ్రౌండింగ్ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే 11వ తేదీన నిర్వహించే మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా బీసీ,ఈడబ్ల్యూఎస్, కాపు కార్పొరేషన్లకు సంబంధించిన యూనిట్లను గ్రౌండింగ్ చేయాలన్నారు. జిల్లాకు మొత్తం 1,728 యూనిట్ల లక్ష్యాన్ని కేటాయించగా, ఇప్పటివరకు జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోల నుంచి 1,571 యూనిట్లు బ్యాంకులకు పంపించడం జరిగిందన్నారు. మిగిలిన యూనిట్లను ఎంపీడీవోలు, కమిషనర్లతో ఫాలోఅప్ చేసి బ్యాంకులకు త్వరితగతిన పంపించాలన్నారు. కేటాయించిన గడువులోపు యూనిట్లు గ్రౌండింగ్ చేసేలా చూడాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈనెల 7వ తేదీలోపు బ్యాంక్ మేనేజర్లు లబ్ధిదారులకు రెండు అకౌంట్లను ఓపెన్ చేయాలని, ఈ విషయమై మానిటర్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, ఎల్డిఎం బ్యాంకు డిఎల్డివో మానస శ్వేత, బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## 5 నుంచి నిరవధిక సమ్మెలోకి శ్రీరామి రెడ్డి తాగునీటి పథకం కార్మికులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఈనెల 5న అర్ధరాత్రి నుంచి శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకం కార్మికులు నిరవదిక సమ్మెలోకి వెళ్ళనున్నట్లు ఆ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి ఓబులు, జిల్లా అధ్యక్షులు ఆర్. ఎర్రిస్వామి, జిల్లా కార్యదర్శి రాము, ట్రెజరర్ వన్నూరు స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులకు బకాయి వేతనాలు ,పిఎఫ్ చెల్లిస్తామని గతం సంవత్సరంలో పి పి ఏ బి ఆర్ అక్టోబర్ లో జరిగిన ఒప్పందం మేరకు ,2025 సం ఫిబ్రవరి 20 న కళ్యాణదుర్గం లో జరిగిన ఒప్పందాలు అమలు చేయకపోవడంతో ప్రభుత్వమే సమ్మె చేసే పరిస్థితి కల్పించిందన్నారు. .బకాయిలు అన్ని కార్మికుల ఖాతా లో వేసినపుడు మాత్రమే సమ్మె విరమణ జరుగుతుందని,ఇప్పటి కయినా ప్రభుత్వం నిధులు విడుదల చేసి కార్మికుల బకాయిలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

## నేటి నుండి జంబుకేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం పట్టణం కోటలో వెలిసిన శ్రీ జంబుకేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నేటి (శనివారం) నుండి ప్రారంభం అవుతున్నట్లు పురోహితులు రామకృష్ణ తెలిపారు. శనివారం ధ్వజారోహణతో ఈ ఉత్సవాలు ప్రారంభమై 15వ తేదీ శయనోత్సవంతో ముగియనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 16వ తేదీ గురువారం స్వామి వారి కళ్యాణోత్సవం, 12న బ్రహ్మరథోత్సవం జరుగుతాయని ఆయన తెలిపారు. కావున భక్తులు స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామి కృపను పొందాలని ఆయన కోరారు.



## ప్రెస్ క్లబ్ నిర్మాణానికి విరాళం అందజేసిన రియల్టర్ల అధ్యక్షుడు అంజన్ రెడ్డి

లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన లేపాక్షి పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం నూతనంగా నిర్మిస్తున్న లేపాక్షి దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ముందుకు వచ్చారు. ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు పి.సడ్లపల్లి గ్రామానికి చెందిన హిందూపురం రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు ఎస్ అంజన్ రెడ్డి రూ. 10 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా విరాళ దాతకు ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## కదిరి ఎంఈఓపై చర్యలు వద్దు



కదిరి టౌన్, మేజర్ న్యూస్: పదవ తరగతి పరీక్షల ఇన్విజిలేటర్ల నియామకంలో కదిరి ఎంఈఓపై అనవసరమైన ఆరోపణలు తగవని, పరీక్షలను ఎంఈఓ సక్రమంగా నిర్వహించని ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర నాథ్ తెలిపారు. ఎంఈఓ పై కొందరు కక్షపూరితంగా పరీక్షలు సక్రమంగా నిర్వహించలేదని ఆరోపణలు చేసి ఫిర్యాదు చేయడం జరిగిందని, ఎంఈఓ పరీక్షలు బాధ్యతగా నిర్వహించారని ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదని జిల్లా విద్యాశాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

## అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోండి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: జిల్లాలో అకాల వర్షాలతో పంటల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి .మల్లికార్జున శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం రాత్రి ఈదురు గాలు భారీ వర్షానికి జిల్లా వ్యాప్తంగా పండ్లు తోటల రైతులు, వరి,కాయగూరలు మొక్కజొన్న తదితర పండ్ల తోటల రైతులు తీవ్రంగా నష్ట పోయారని, అపార నష్టానికి గురిచేసిన విషయాన్ని ప్రభుత్వం గుర్తించి రైతులకు పంట నష్ట పరిహారము అందించాలని మల్లికార్జున ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. జిల్లావ్యాప్తంగా చాలాప్రాంతాలలో కీలకదశలో అరటి,మామిడి తదితర పంటలు కాయలు నేల కొరిగి తీవ్ర నష్టం కలిగించిందని అందుకోసం రైతులను ఆదుకో వడానికి,అగ్రికల్చరల్ అధికారులు తక్షణమే స్పందించి నష్టపోయిన పంటపోలాలను పరిశీలించి నష్టపోయిన రైతులను గుర్తించి నివేదికలు ఉద్యాన శాఖ వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన పొలాలను పరిశీలించి నివేదికలు తయారుచేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంటలకు ఎకరాకు రూ. 50 వేలు, పండ్లతోటలకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలని అకాల వర్షము, వడగండ్లవర్షమును దృష్టిలో పెట్టుకుని ఈ నష్టాన్ని ప్రత్యేక విపత్తుగా భావించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఇంటర్న్ షిప్

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని జీవీఈ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు వ్రాసిన విద్యార్థినీలకు వేసవి సెలవుల్లో భాగంగా ఇంటర్నెట్ షిప్ కార్యక్రమంలో భాగంగా సమగ్ర శిక్ష అభియాన్ వారి ఆధ్వర్యంలో పది రోజులు పాటు శిక్షణ నిర్వహిస్తున్నామని హెడ్మాస్టర్ సుమన, ఒకేషనల్ టీచర్లు కళ్యాణి అనూష లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి విద్య కోర్సులు రెండు విభాగాలుగా ఉన్నాయని అందులో యాపిరల్ అండ్ మేడ్ అప్స్ అండ్ బ్యూటీ వెల్నెస్ అను వాటికి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటువంటి కోర్సులు బాలికలకు తమ చదువు ముగించుకున్న తర్వాత జీవితంలో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఇటువంటి కోర్సులు పట్ల విద్యార్థినీల తల్లిదండ్రులు కూడా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# ప్రజాకవి యోగి వేమన బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

**- గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు - మూడు రోజులపాటు యోగి వేమన ఉత్సవాలు**

గాండ్లపెంట, మేజర్ న్యూస్: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రజా కవి యోగివేమన బ్రహ్మోత్సవాలు ఈనెల 6,7 ,8 వ తేదీలలో (మూడు రోజుల పాటు) నిర్వహించనున్నట్లు ఆలయ పీఠాధిపతి నంద వేమారెడ్డి తెలిపారు. ప్రజల నాలుకపై ఆయన ఆటవెలుగు నాట్యమాడుతూ ప్రజాకవిగా యోగిగా సంఘసంస్కర్తగా జీవితాన్ని సాగించిన యోగివేమన కొండ వీటిరెడ్డి రాజుల వంశంలో గుంటూరు జిల్లా మొగలిచెట్లపల్లి గ్రామంలో జన్మించినట్లు చరిత్ర చెబుతోంది. యోగి వేమన నాలుగవ శతాబ్దంలో దేశసంచారం సాగిస్తూ 1450 సంవత్సరంలో కదిరికి తూర్పున ఉన్నటువంటి కటారు పల్లి గ్రామానికి గుర్రంపై వచ్చి సజీవ సమాధి అయినట్లు చరిత్ర చెబుతోంది. 700 సంవత్సరాల నుండి యోగివేమన బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా ఆలయ పీఠాధిపతుల ఆధ్వర్యంలో ఉగాది పండుగ తర్వాత నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈ సంవత్సరం ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లను పీఠాధిపతి నంద వేమారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆదివారం (6న) తెల్లవారుజామున మహా శక్తి పూజ ,కుంభం పోయుట ద్వారా బ్రహ్మోత్సవాలు ప్రారంభమై, 7వ తేదీ (సోమవారం రాత్రి) చాందిని బండ్లు తిప్పుతూ పానక పానీయాలు భక్తులకు పంచుతారు, 8 వ తేదీ (మంగళవారం సాయంత్రం ) 4 గంటల నుండి 8 గంటల వరకు ఉట్ల తిరణాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ పీఠాధిపతి నంద వేమారెడ్డి తెలిపారు. ఉట్ల తిరణాల అనంతరం పీఠాధిపతుల ఆధ్వర్యంలో యోగి వేమనకు అగ్గి సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. మూడు రోజులపాటు సాగే యోగి వేమన బ్రహ్మోత్సవాలకు పుర ప్రజలే కాకుండా కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుండి మన రాష్ట్రంలోని నెల్లూరు కడప జిల్లా ల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారు భక్తుల సౌకర్యార్థం పీఠాధిపతి నంద వేమారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

### రవాణా సౌకర్యం

గతంలో కటారుపల్లి క్రాస్ నుండి కటారుపల్లి యోగివేమన ఆలయం వరకు రహదారి గుంతల మయంగా ఉండగా కూటమి ప్రభుత్వం



ఏర్పడ్డాక పూర్తిస్థాయి లో తారు రోడ్డు ను కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రత్యేక చొరవతో అందుబాటులోకి తీసుకొచ్చారు.

### భద్రతా ఏర్పాట్లు

మూడు రోజులు పాటు సాగే బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఎస్పీ శివ నారాయణ స్వామి ఆధ్వర్యంలో సీఐ నాగేంద్ర, ఎస్ఐ వలి భాష ఆధ్వర్యంలో బందోబస్తు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను పూర్తి చేశారు.






### పెద్ద ఎత్తున ఆర్కెస్ట్రా

బ్రహ్మోత్సవాల్లో భాగంగా 7 వ తేదీ సోమవారం చాందిని బండ్లు తిరుణాల రోజున పెద్ద ఎత్తున 5 చోట్ల ఆర్కెస్ట్రా పీఠాధిపతి నంద వేమారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## 22,23 తేదీల్లో బండ్లపల్లి నుండి అనంతపురం వరకు పాదయాత్ర జయప్రదం చేయండి

**- ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ పిలుపు**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని, ప్రతి ఉపాధి కూలీకి రోజుకి రూ. 700 చెల్లిస్తూ 200 రోజులు పనిదినాలు కల్పించాలని డిమాండ్ తో ఈనెల 22,23 తేదీల్లో బండ్లపల్లి నుండి అనంతపురం వరకు తలపెట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి సీ జాఫర్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం పాదయాత్ర కరపత్రాలను ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ , సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఆవిష్కరించారు. అనంతరం ఆవుల శేఖర్ మాట్లాడుతూ 2005 లో యూపీఏ కేంద్ర ప్రభుత్వం వామపక్ష పార్టీల మద్దతుతో వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు దీర్ఘకాలిక ఆందోళనా పోరాటాల ఫలితంగా గ్రామీణ పేదకష్టజీవులు పనులు లేక వలసలు,ఆకలిచావులు నివారించేందుకు సంవత్సరంలో 100 రోజులు పనులు గ్యారంటీ కల్పించే లక్ష్యంతో పార్లమెంట్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చేయబడి పథకంగా రూపొందించబడి 2006,ఫిబ్రవరి 2 వ తేదీన అనంతపురం జిల్లా నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ, స్వర్గీయ ముఖ్యమంత్రి వై యస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి అమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామీణ పేదలకు ఓ వరంగా భావించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి గ్రామీణ పేదలలో మాలాంటి సంఘాలు విస్తృత ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఫలితంగా ఈ పథకాన్ని ఉపయోగించుకొని పేదలు తమ జీవితాలలో కొంతమేరకు ఆర్థిక వెసులుబాటు కల్పించారన్నారు. ఉపాధి హామీ



పథకాన్ని పరిరక్షణ కోసం, కూలీల హక్కుల కోసం ఈనెల 22, 23 తేదీలలో బండ్లపల్లి నుండి అనంతపూర్ వరకు పాదయాత్ర అనంతరం స్థానిక టవర్ క్లాక్ వద్ద పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు, ఈ సభకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో తో పాటు కరువు, క్షమంతో కూడిన అనంతపురం జిల్లా రైతులు ఇతర రాష్ట్రాలకు వలసలు తీవ్రమవుతున్నా,నివారణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఉరవకొండ తదితర ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం అమలపై పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. ఈ విషయంపై రాబోయే రోజుల్లో జిల్లా కలెక్టర్కు నివేదిక ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. నారాయణస్వామి, బి. కే.యం.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి కేశవరెడ్డి, జిల్లా అధ్యక్షులు టి రంగయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ నాగరాజు, ఉప ప్రధాన కార్యదర్శి డి. పెద్దయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పెరుగు సంగప్ప, జిల్లా సహాయ కార్యదర్శి బండారు శివ, నారాయణమ్మ , రాయుడు పాల్గొన్నారు.

## భూవివాదంలో ఇద్దరు రైతులకు గాయాలు

రాయదుర్గం, మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండలం పులకుంట గ్రామానికి చెందిన వడ్డే తిమ్మప్పకు 75 వీరాపురం సర్వే నెంబర్ 144లో 6 ఎకరాల భూమి ఉంది. ఆ పొలాన్ని శుక్రవారం సాగు చేయడానికి వెళితే అదే గ్రామానికి చెందిన గొల్ల సాలప్ప, గొల్ల గిడ్డ అనే వ్యక్తులు రాళ్లు, కట్టెలతో దాడి చేసినట్లు బాధిత రైతులు లేట్ వడ్డే తిమ్మప్ప అన్న కుమారులు దుర్గప్ప, అంజినప్పలు తెలిపారు. వారి



దాడిలో దుర్గప్ప చేతికి చాతీపైన, అంజినప్పకు కాళ్లు, తలకు గాయాలైనట్లు బాధిత కుటుం బీకులు లక్ష్మక్క, అంజనమ్మ, పద్మనాభలు తెలిపారు. గాయపడిన వారిని రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నట్లు వారు తెలిపారు.

# శ్రీ సత్యసాయి జిల్లాలో 27 మండలాల్లో కురిసిన వర్షం..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఎండ వేడిమి, అధిక ఉష్ణోగ్రతలతో సతమవుతున్న ప్రజలకు వరణుడు కాస్త శాంతి కలిగించాడు. శ్రీ సత్య సాయి జిల్లాలోని 32 మండలాలకు గాను 27 మండలాల్లో ఆశాజనకంగా వర్షం కురవడంతో వాతావరణం కాస్త చల్లబడింది. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో గురువారం సాయంత్రం నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకు జిల్లాలోని పలు ప్రాంతాలలో మోస్తారు వర్షం కురిసింది. జిల్లాలోని నల్లమాడ మండల పరిధిలో అధికంగా 59.4 మిల్లీమీటర్ల వర్షం కురవగా చిన్నపాటి చెక్ డ్యాములతో పాటు కుంటలలోకి కాస్త నీరు చేరింది. నీటి కోసం అటవీ ప్రాంతాలలోని జంతువులు, పక్షులు అర్రులు చేస్తుండగా శుక్రవారం తెల్లవారుజాము వరకు కురిసిన వర్షంతో గుంతలలోకి నీరు చేరింది. దీంతో అటవీ ప్రాంతాలలోని పశుపక్షాధులతోపాటు గ్రామాల సమీపంలో మేకలు గొర్రెలు ఇతరత్రా పశువులకు తాగునీరు లభించింది. అకాల వర్షం దాటికీ నల్లమాడ, పుట్టపర్తి, కనగానపల్లి, చెన్నె కొత్తపల్లి తదితర ప్రాంతాలలో చిన్న చిన్న వాగుల ద్వారా వర్షపు నీరు పలుచోట్ల నిల్వ అయింది. గత నెల రోజులు నుంచి ఎండ వేడిమి కి తాళలేక ఇబ్బంది పడుతున్న జిల్లా వాసులకు కాస్త ఉపశమనం లభించడం జరిగింది. మరో రెండు రోజులపాటు జిల్లాలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.



జిల్లాలోని నల్లమాడ మండలంలో అధిక వర్షపాతం నమోదు కాగా ఆ తర్వాత కనగానపల్లి మండలంలో 51.4 మిల్లీమీటర్లు, పుట్టపర్తి లో 51.4, చెన్నెకొత్తపల్లిలో 45.6, రామగిరిలో 41.4, కొత్తచెరువులో 39.4, ఓబులదేవర చెరువులో 35.4, పెనుకొండలో 34.8, ధర్మవరంలో 34.6, బుక్కపట్నం లో 34, అమరాపురం లో 32.6, బత్తలపల్లి లో 23.6, రొద్దంలో 22.2, సోమందేపల్లిలో 19.6, తాడిమర్రిలో 18.2, ముదిగుబ్బలో 15.2, గోరంట్లలో 15.2 మిల్లీమీటర్ల వంతున 27 మండలాల పరిధిలో 614 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్టు అధికారులకు పేర్కొన్నారు.



## కార్యకర్త చనిపోవడం చాలా బాధాకరం

### - నివాళులర్పించిన మంత్రి సవితమ్మ

పరిగి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త హేమంత్ కుమార్ నిన్నటి రోజున పెద్దిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో పెన్నా నది పరివాహక ప్రాంతంలో ఇసుక తవ్వకాలు చేస్తుండగా మట్టి పెల్లలు పడి చనిపోయారు. నేడు వారి ఇంటికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. మంత్రి సావిత మాట్లాడుతూ హేమంత్ కుమార్ చనిపోవడం చాలా బాధాకరమని పార్టీ కార్యక్రమంలో చాలా చురుగ్గా పాల్గొనేవారిని తెలిపారు. తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే రాజకీయంగా ప్రజలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలి అన్న ముందుండి నడిపించే హేమంత్ మరణించడం ప్రజల మనసులను తీవ్రంగా కలచివేసింది. ప్రమాదవశాత్తు మరణించడం ఆ కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చింది . ఇలాంటి బాధాకరమైన పరిస్థితులు ఆ కుటుబానికి ఎదురుకవడం ప్రతి ఒక్కరినీ మనో వేదనకు గురిచేస్తుంది .కుటుంబం సభ్యులను పరామర్శిస్తూ అధైర్య పడకండి పార్టీ అండగా ఉంటుందని మంత్రి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పరిగి మండల కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 20 రోజులుగా పనిచేయని ఏటీఎం

### - తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న ఖాతాదారులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: బ్యాంకు అధికారులు, నిర్వాహక ఏజెన్సీ నిర్లక్ష్యం కారణంగా మండల పరిధిలోని మలకవేముల క్రాస్ లో గల కెనరా బ్యాంక్ ఆవరణలోని ఏటీఎం సుమారు 20 రోజులుగా మూత పడింది. దీంతో బ్యాంకు ఖాతా దారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు, వివిధ బ్యాంకులు వినియోగదారులు ఆర్థిక లావాదేవీలు బ్యాంకుల తో సంబంధం లేకుండా నేరుగా నిర్వహించుకోవడానికి ఏటీఎంలను ఏర్పాటు చేయడం జరిగిందని, బ్యాంకులు పని చేయని సమయంలో తమ ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి సొమ్ము తీయడానికి ఇవి ఉపయోగపడుతున్నాయని వారన్నారు. ప్రజల ఆర్థిక అవసరాలను సత్వరమే తీర్చి ఏటీఎం సాంకేతిక కారణాలతో 20 రోజులు గా మూతపడి ఉన్న ఎవరూ పట్టించుకోవడంలేదని తద్వారా తీవ్ర ఆర్థిక ఇబ్బం దులకు గురి అవుతున్నామని వారు తెలిపారు. వినియోగదారుల ఇబ్బందులు తీర్చడానికి తక్షణమే తగు చర్యలు తీసుకొని ఏటీఎంలో వినియోగంలో తేవాలని వారు కోరారు.

## తాండా గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం నాగులగుడ్డం తాండా గ్రామంలో జిల్లా మలేరియా అధికారి ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి ఒక్కరూ వారానికి ఒక్కసారి నీరు నిలువ ఉంచుకున్న తొట్టెలను డ్రమ్ములను శుభ్రపరచి ఆరబెట్టి నీరు నిలువ ఉంచుకోవాలని సూచించారు.లార్వా సర్వేని తనిఖీ చేసి డ్రైడే ఫ్రైడే కచ్చితంగా పాటించాలని సూచించారు.గ్రామంలో డెంగ్యూ జ్వరం నమోదవడంతో తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు గత రెండు రోజులుగా వైద్య సిబ్బంది ఇంటింటా లార్వా సర్వే,జ్వరం సర్వే చేయడం జరిగింది. మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.తీసుకోవాల్సిన జాగ్రత్తలు దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఇంటి పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని లేకుంటే దోమలు వృద్ధి చెంది జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఓబులు, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ మద్దయ్య, మునాఫ్, శ్రీధర్ మూర్తి,తరిమెల సూపర్వైజర్ సిబ్బంది గంగాధర్ ,అశ్వర్థ నారాయణ,ఆరోగ్య కార్యకర్తలు రమణయ్య,గీతా, రామాంజనమ్మ,హెల్త్ ప్రొవైడర్ వరలక్ష్మి పంచాయితీ సెక్రటరీ మహాలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## గుమ్మడి పంట కాలిపోయి రైతు విలవిల

### - ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలంలోని జయపురం గ్రామంలో దళిత రైతు చిగురుమాన వన్నూరప్ప సాగు చేసిన గుమ్మడి పంట నోటి కాడికి వచ్చిన పంట చేతికందకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తన రెండు ఎకరాల పొలంలో నాలుగు నెలల క్రితం పెద్ద గుమ్మడి పంట సాగు చేశారు. పురుగుమందు పిచికారి చేస్తుండగా ఒక ఎకరా పొలానికి ముందు రోజు అధికారి చేయగా ఆ పంట చాలా బాగుందని రైతు తెలిపారు. మరో ఎకరా గుమ్మడి పంటకు అప్పటికే పురుగుమందు కలిపి ఉన్న బకెట్లో గుర్తుతెలియని వ్యక్తులు వేరే మందు కలిపినట్లు తెలిసింది. వేరే వేరే పురుగుమందు స్ప్రే చేసిన ఎకరా గుమ్మడి పంట దోసు ఎక్కువై కాలిపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం రాత్రనకా పగలనకా కష్టపడి అప్పులు చేసి పంట సాగు చేయగా గుర్తుతెలియని అసూయపరులు ఈ విధంగా నష్టానికి కారణమైనరని రైతు వన్నూరప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి రెండెకరాల గుమ్మడి పంట సాగు చేయగా ఇలా ఒక ఎకరం పురుగుమందులు ఎక్కువై గుర్తుతెలియని వ్యక్తులు చేతిలో నష్టపోయానని కన్నీరు పెట్టుకున్నారు. ఈ పంటలో మంచి దిగుబడి వస్తుందని ఆశించానని, ధర కూడా బాగుంటుందని భావించానని, ఇలా గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో నష్టపోవాల్సి వస్తుందని కలలో కూడా అనుకోలేదని ఆ రైతు బాధపడ్డాడు. ప్రభుత్వం వారు స్పందించి పంట నష్టం అంచనా వేసి నష్టపరిహారం వచ్చే విధంగా చర్యలు తీసుకోగలరని కోరుతున్నాను.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సుమో



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని శివకోటి ఆలయం వద్ద ద్విచక్ర వాహనాన్ని సుమో వాహనం ఢీకొన్న సంఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నగరంలోని నాయక్ నగర్ కు చెందిన పెద్దన్న అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## విగ్రహాల కదలికపై ముఖ్యమంత్రికి లేఖ

### - బీఎస్పీ చిందనూరు నాగరాజు



రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని కోటలో ఎంతో ప్రసిద్ధి గాంచిన, అత్యంత చరిత్ర గల పురాతనమైన శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలోని విగ్రహాలను కదిలించిన తీరుపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి. కారకులైన వారిపై దేవాదాయ, ధర్మాదాయ శాఖ చట్టాన్ని అనుసరించి చర్యలు తీసుకోవాలంటూ ముఖ్య మంత్రి చంద్రబాబు కు లేఖ రాసినట్లు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ ఇంచార్జి చిందనూరు నాగరాజు శుక్రవారం తెలిపారు. అంతే కాకుండా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , ఆ శాఖ కమీషనర్ తో పాటు టీటీడీ చైర్మెన్ కు లేఖలు రాశామని ఆయన తెలిపారు. అలాగే మార్చి 19వ తేదీ రాత్రి 10.30 గంటల నుండి అర్ధరాత్రి 12 వరకు జరిగిన ఈ పునఃప్రతిష్టలో అనధికారికంగా గర్భ గుడిలోకి ప్రవేశించిన వారెవరనేది విచారించాలని కోరినట్లు తెలిపారు.

## జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి ఉత్సవాలు విజయవంతంకు సహకరించండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి ఉత్సవాల విజయవంతానికి సహకరించాలని జిల్లా దళిత సంఘాల నాయకులను జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాధిక కోరారు. శుక్రవారం స్థానిక డిడి తన ఛాంబర్ లో దళిత సంఘాల నాయకుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిడి రాధిక మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, డా. బి.ఆర్ అంబేద్కర్ దేశం గర్వించదగ్గ మహనీయులని, వారు కుల నిర్మూలన, అంటరానితనం, వివక్షకు వ్యతిరేకంగా చేసిన కృషి ఎనలేనిది అన్నారు. ప్రతి ఒక్కరూ వారిని స్మరించుకొని ఘన నివాళు లర్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మధు, సాకే హరి, ఎల్లన్న, రామన్న, ఓబులేసు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.






## రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కిన బిజెపి - సిపిఎం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : లౌకికవాదం, సమానత్వం, ప్రజాస్వామ్యం వంటి రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఓ. నల్లప్ప, నగర కార్యదర్శి వి. రామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలో వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని ప్రధానమైన మసీదుల వద్ద కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 మేనిఫెస్టోలో బిజెపి వక్ఫ్ ఆస్తులను కాపాడుతామని, వక్ఫ్ బోర్డులకు అధికారం కలిపిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఆ హామీలను పూర్తిగా విస్మరించి మతం పేరుతో ప్రజలను విభజించి పాలిస్తుందని తెలిపారు. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, ముస్లిం సమాజాన్ని లక్ష్యంగానే తీసుకొచ్చారని విమర్శించారు. బిజెపి తన ఓటు బ్యాంకు ను బలోపేతం చేసుకోవడం కోసం సమాజంలో మత ఉద్రిక్తత రేకెత్తించడానికి ప్రతిపాదిత చట్టాన్ని ఉపయోగిస్తుందని విమర్శించారు. ఈ బిల్లు మత స్వేచ్ఛ ను హరించేలా ఉందన్నారు. వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని నిలిపివేయాలనీ డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు రామాంజనేయులు, వెంకటనారాయణ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాష్, మసూద్ ,ఇర్ఫాన్ నగర కమిటీ సభ్యులు ఎన్టీఆర్ శీన, బుల్లె రాజు, వెంకటేశు, బాలకృష్ణ, ఓబులేసు సిపిఎం పార్టీ రజక వృత్తిదారుల సంఘం నాయకులు రామాంజి శాఖ కార్యదర్శులు ఫక్రు, ఇస్మాయిల్ ,రామంజి, తులసి, సునీత ,పీరా, చాంద్ బాషా, దాదు, లక్ష్మన్న హాజీ వలీ, షరీఫ్, భాష తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం భూసేకరణ ఆలోచనలు పునఃపరిశీలించుకోవాలి

### - తహసిల్దార్ కరుణాకర్ కు వినతి



మడకశిర మేజర్ న్యూస్: పరిశ్రమలు మరియు సోలార్ కోసం సి కొడిగేపల్లి, కళ్ళు మరి, నల్లాయన పల్లి, జంగాలపల్లి, అగ్రంపల్లి కేతేపల్లి గ్రామాల పరిధిలో ప్రభుత్వం సేకరిస్తున్న భూములను వెంటనే ఆపాలని రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని శుక్రవారం తహసిల్దార్ కరుణాకర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పైన తెలిపిన గ్రామాల పరిధిలో ఉన్న రైతుల భూములను పరిశ్రమలు మరియు సోలార్ కోసం ప్రభుత్వం సేకరించే ఆలోచనను పునః పరిశీలించాలని వారు వినతి పత్రం ద్వారా ప్రభుత్వాన్ని విన్నవించారు. పైన తెలిపిన గ్రామాల లో గతంలోనే దాదాపు 2600 ఎకరాలను రైతులు పరిశ్రమల ఏర్పాటుకు ఇచ్చారన్నారు. తిరిగి మరల ప్రభుత్వం రెండు వేల ఎకరాల భూమిని సేకరించి, స్థానికులకి 4 ఉద్యోగాలను ప్రభుత్వం కేటాయిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామాల రైతులకు ఉన్న అరకొర భూమిని కూడా ప్రభుత్వం సేకరించడం దారుణం అన్నారు. రైతులకు అరకొర భూమిని నమ్ముకుని వ్యవసాయం చేస్తున్నారని, వ్యవసాయం ద్వారా రైతులు కుటుంబ పోషణ సాగిస్తున్నారన్నారు. ఇప్పటికే రైతులు భూములు కోల్పోయి గ్రామాలను వదిలి వలసలు పోతు న్నారని, ఉన్న కాస్త భూమి పోతే గ్రామాలు కనుమరుగవుతా యన్నారు. పరిశ్రమలు మరియు సోలార్ కోసం ప్రభుత్వం సేకరించే భూములను వెంటనే ఆపాలని వారు వినతి పత్రం ద్వారా తహసిల్దార్ కరుణాకర్ ను విన్నవించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిరెడ్డి పరదేశి నాయుడుకి పీహెచ్‌డీ డాక్టరేట్

### - చెన్నై భారత్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన పరదేశి నాయుడు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ వైద్య కళాశాల అనంతపురంలో మైక్రో బయాలజీ లో గత 18 సంవత్సరాలుగా అధ్యాపకుడిగా పనిచేస్తున్న ఆదిరెడ్డి పరదేశి నాయుడు కి శుక్రవారం చెన్నై లోని భారత్ యూనివర్సిటీ నుంచి పి.హెచ్.డి డాక్టరేట్ డిగ్రీ ను తమిళనాడు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి డాక్టర్ గోవి చెజియాన్ చేతుల మీదుగా తీసుకున్నారు. డెంగ్యూ వైరస్ పైన జరిపిన పరిశోధనలకు గాను ఆదిరెడ్డి పరదేశి నాయుడు డాక్టరేట్ డిగ్రీ ను అందుకున్నారు.ఓ పక్క డాక్టర్ లకు మైక్రో బయాలజీ పాఠ్యాంశాలను బోధిస్తూ, మరోవైపు వారిని సమాజ సేవకులుగా తీర్చిదిద్దునం దుకుగాను, ఎన్నో సేవా కార్యక్రమాలను చేసినందుకుగాను 2019 లో అప్పటి దేశ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా జాతీయ స్థాయి లో మొదటి స్థానం లో ఉత్తమ జాతీయ సేవా పథక అధికారిగా అవార్డును, సిల్వర్ మెడల్ ను, ప్రశంస పత్రాన్ని,70 వేల




నగదు బహుమతిని రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు.గత సంవత్సరం ఆంధ్ర యూనివర్సిటీ నుంచి ఎంబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ మాస్టర్ డిగ్రీ ని కూడా ప్రథమ శ్రేణి లో ఉత్తీర్ణత పొందారు. భారతదేశానికి ఉత్తమ వైద్య,నర్సింగ్, పారా మెడికల్ విద్యార్థులను అందించడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా పరదేశి నాయుడుకు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు అభినందనలు తెలియజేశారు.